తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట

జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్

ఆదివారం

05, జూలై, 2026

## పోలీస్ శాఖ సమన్వయంతో విజయవంతంగా ముగిసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన

**- మల్టీ జోన్-II ఐజీ షానవాజ్ ఖాసీం, ఐపిఎస్**



**మిడ్జిల్ జులై 4.(జనంసాక్షి):** శనివారం మిడ్జిల్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విస్తృత స్థాయిలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టడం జరిగింది. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ప్రజల భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్, సభా ప్రాంగణ భద్రత తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు.

ఈ సందర్భంగా మల్టీ జోన్–II ఐజీపీ శ్రీ షానవాజ్ ఖాసీం, ఐపీఎస్ గారు మరియు జోన్–ఎ×× జోగులాంబ డీఐజీ ఎల్.ఎస్. చౌహన్, ఐపీఎస్ స్వయంగా పర్యటన ప్రాంతాలను సందర్శించి భద్రతా ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ముఖ్యంగా హెలిప్యాడ్ ప్రాంతం, సభా ప్రాంగణం, వీఐపీ మార్గాలు, వాహనాల పార్కింగ్ ప్రదేశాలు, బస్సుల రాకపోక మార్గాలు మరియు ప్రజల రాకపోకలు అధికంగా ఉండే ప్రాంతాల్లో అమలు చేస్తున్న భద్రతా చర్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి. జానకితో సమీక్ష నిర్వహించి భద్రతా ఏర్పాట్లపై పలు కీలక సూచనలు చేశారు. పర్యటనలో భాగంగా విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బందికి అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి పాయింట్ వద్ద తగిన సంఖ్యలో పోలీస్ బలగాలను మోహరించి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. అలాగే ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక ట్రాఫిక్ ఏర్పాట్లు చేయడంతో పాటు, వాహనాల పార్కింగ్ కోసం ప్రత్యేక స్థలాలను గుర్తించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నారు. సభా ప్రాంగణం పరిసర ప్రాంతాల్లో నిరంతర నిఘా కొనసాగిస్తూ, భద్రతా పరంగా అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు. జిల్లా పోలీస్ శాఖ, ఇతర విభాగాల అధికారులతో సమన్వయం చేసుకుంటూ అన్ని ఏర్పాట్లను సమర్థవంతంగా అమలు చేయడంతో ముఖ్యమంత్రి పర్యటన ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది. బందోబస్త్ నిర్వహణ నందు నాగర్కర్నూల్ ఎస్పీ సంగ్రాంసింగ్ జి పాటిల్, గద్వాల ఎస్పీ శ్రీనివాస రావు వికారాబాద్ అదనపు ఎస్పీ రాజేష్ మీనా, మహబూబ్ నగర్ అదనపు చీదీ రత్నం, AR అదనపు ఎస్పీ సురేష్ కుమార్ ఙూా వెంకటేశ్వర్లు మరియు ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## సాంకేతికత, సమాచార సమన్వయంతో సమర్థవంతమైన పోలీసింగ్‌పై దృష్టి

**- వనపర్తి జిల్లా ఎస్పీ సునీత రెడ్డి**
**- డీజీపీ దృశ్య సమీక్ష సమావేశం అంశాలపై జిల్లా స్థాయి సమీక్ష**
**- ప్రతి విభాగం బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించాలని అధికారులకు ఆదేశం**



**వనపర్తి,బ్యూరో జూలై 4 (జనంసాక్షి):** ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన, నాణ్యమైన పోలీసు సేవలు అందించేందుకు పోలీసు శాఖ లోని అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, సూచించారు. డీజీపీ ఆదేశాల అమలే ప్రతి పోలీసు అధికారి ప్రధాన లక్ష్యంగా ఉండాలని, విధి నిర్వహణలో బాధ్యత, క్రమశిక్షణ, అంకితభావం తప్పనిసరిగా ఉండాలని ఆమె పేర్కొన్నారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయం సమావేశ మందిరంలో స్పెషల్ బ్రాంచ్, ఐటీ కోర్, డీసీఆర్బీ, కంట్రోల్ రూమ్, సైబర్ క్రైం, నార్కోటిక్, ఏఆర్‌తో పాటు జిల్లా పోలీసు కార్యాలయంలోని వివిధ విభాగాల అధికారులు, సిబ్బందితో ఎస్పీ సమన్వయ సమావేశం నిర్వహించారు. శుక్రవారం రాష్ట్ర డీజీపీ ఆధ్వర్యంలో జరిగిన దృశ్య సమీక్ష సమావేశంలో చర్చించిన అంశాలను జిల్లా స్థాయిలో అధికారులకు వివరించి, ప్రతి విభాగం విధులు, బాధ్యతలపై స్పష్టత కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రతి విభాగం పరస్పర సహకారంతో పనిచేసినప్పుడే సమర్థవంతమైన పోలీసింగ్ సాధ్యమవుతుందని అన్నారు. సమాచార సమన్వయం, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, సమయపాలన, బాధ్యతాయుత పనితీరుతో ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు. డీజీపీ ఆదేశాలు, రాష్ట్ర పోలీసు శాఖ లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి అధికారి తన బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించాలని ఆదేశించారు. సమావేశంలో విభాగాల వారీగా విధులు, సమాచార మార్పిడి, సాంకేతిక వ్యవస్థల వినియోగం, పెండింగ్ పనుల పురోగతిపై ఎస్పీ సమగ్రంగా సమీక్షించి అవసరమైన సూచనలు చేశారు.ఈ సమావేశంలో ఏఆర్ అదనపు ఎస్పీ వీరారెడ్డి, జిల్లా పోలీసు కార్యాలయ ఏఓ సునంద, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, డీసీఆర్బీ ఎస్సై తిరుపతి రెడ్డి, జిల్లా పోలీసు శాఖకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కేజీబీవీలో గ్రూపు తగాదాలకు చెక్..!

**- విద్యార్థుల భవిష్యత్తే లక్ష్యంగా పనిచేయాలి**
**- మండల విద్యఅధికారి ఎంఈవో,రాజునాయక్**
**- మళ్లీ విభేదాలు తలెత్తితే జిల్లా కార్యాలయానికి సరెండర్**



**మహ్మదాబాద్,జూలై 04(జనంసాక్షి):** మండల పరిధిలోని కేజీబీవీ బాలికల విద్యాలయాన్ని శనివారం మండల విద్యాధికారి (ఎంఈవో) రాజు నాయక్ సందర్శించి.పాఠశాల పరిస్థితులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి పలు కీలక సూచనలు చేశారు.పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులందరూ గ్రూపు తగాదాలు,వ్యక్తిగత విభేదాలను పూర్తిగా పక్కనపెట్టి సమన్వయంతో పనిచేయాలని ఎంఈవో స్పష్టం చేశారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే ప్రతి ఉపాధ్యాయుడి ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు.విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపుతో పాటు వారి సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.ఇటీవల పత్రికల్లో ప్రచురితమైన అంశాలపై కూడా సిబ్బందితో చర్చించిన ఎంఈవో, పాఠశాల ప్రతిష్ఠకు భంగం కలిగించే సంఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.

**విద్యాలయలో మరోసారి సిబ్బంది మధ్య గ్రూపు తగాదాలు వద్దు..**

విభేదాలు ఉన్నట్లు తమ దృష్టికి వస్తే ఏమాత్రం సహించబోమని హెచ్చరించారు.అవసరమైతే సంబంధిత ఉపాధ్యాయులందరినీ జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి సరెండర్ చేయాల్సివస్తుందని స్పష్టం చేశారు.కేజీబీవీ పాఠశాలపైవిద్యార్థులు,తల్లిదండ్రుల్లో విశ్వాసం మరింత పెరిగేలా ప్రతిఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఎంఈవో రాజు నాయక్ సూచించారు.

కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎంఈఓ, రాజునాయక్,కేజీబీవీ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ ఆంజనేయస్వామికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు

**- 10 కోట్ల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన**
**- 20 ఏళ్ల నాటి మిత్రులతో ఆత్మీయ సమావేశం**



**ఉర్కొండ జూలై 04, (జనంసాక్షి) ;** ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాగర్‌కర్నూల్ జిల్లా ఉరుకొండపేట శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. 10 కోట్ల రూపాయలతో ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ముఖ్యమంత్రి రాక సందర్భంగా ఉరుకొండపేట గ్రామంలో కోలాహలం నెలకొంది. రాజకీయ ప్రస్థానంలో జెడ్పీటీసీగా ఎన్నికైన 20 ఏళ్ల నాటి మరిచిపోలేని అనుభూతితో గ్రామంలో అడుగుపెట్టిన ముఖ్యమంత్రి కి ఆత్మీయులు, ఆనాటి పెద్దలు ఘన స్వాగతం పలికారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఇతర మంత్రులు, ప్రజాప్రతినిధులతో కలిసి శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్న అనంతరం ఆనాటి సహచరులతో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ ఆత్మీయ సమావేశంలో అలనాటి తోటి సహచరులను అప్యాయంగా పలకరిస్తూ ఒక్కొక్కరితో కరచాలనం చేస్తూ వారి బాగోగులు అడుగుతూ ముఖ్యమంత్రి గత అనుభవనాలను నెమరు వేసుకున్నారు. కొందరు 20 ఏళ్ల కిందట దిగిన ఫోటోలను చూపిస్తూ పాత అనుభవాలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు జూపల్లి కృష్ణా రావుగారు, వాకిటి శ్రీహరి , ఎంపీలు మల్లు రవి, వేం నరేందర్ రెడ్డి , ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, జిల్లా ఎస్పీ సంగ్రామ్ జి పాటిల్ కల్వకుర్తి ఆర్డీవో, స్థానిక ఎమ్మార్వో, మాజీ సర్పంచ్ ద్యాప నిఖిల్ రెడ్డి, దేవాదాయ శాఖ అధికారులు, పాలకమండలి చైర్మన్ చింతల మనోహర్ రెడ్డి, ఈవో సత్యచంద్ర రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయూబ్ పాషా, సర్పంచుల అధ్యక్షుడు రమేష్ నాయక్, స్థానిక సర్పంచ్ అబ్దుల్ రషీద్, మండల సర్పంచులు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖల జిల్లా , డివిజన్,మండల అధికారులు, జెడ్పిటిసి ఎన్నికలప్పుడు పనిచేసిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.కల్వకుర్తి డిఎస్పి, సీఐ, ఎస్సైలు ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బంధవస్తు ఏర్పాటు చేశారు.

## వర్షాల వేళ అప్రమత్తంగా ఉండాలి

**- జిల్లా ఎస్పీ డి.వి.శ్రీనివాసరావు**




**మెదక్ బ్యూరో చీఫ్, జూలై 4 (జనంసాక్షి):** తడిసిన విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలి… రైతులు పొలాల్లోని విద్యుత్ పరికరాల వద్ద ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు తెలిపారు. జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి అవసరమైన జాగ్రత్తలు పాటించాలని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు సూచించారు. అత్యవసర పరిస్థితులు మినహా వర్షం సమయంలో బయటకు వెళ్లకుండా ఉండాలని, ప్రయాణాలు చేసే వారు వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. తడిసిన విద్యుత్ స్తంభాలు, తెగిపోయిన విద్యుత్ తీగలు, ట్రాన్స్‌ఫార్మర్లకు దూరంగా ఉండాలని, ప్రమాదకర పరిస్థితులు కనిపిస్తే వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసించకుండా సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని, ఈదురుగాలులు, వర్షం సమయంలో చెట్ల కింద ఆశ్రయం పొందవద్దని తెలిపారు. అలాగే వరద నీరు ప్రవహిస్తున్న వాగులు, కాలువలు, నీటితో నిండిన గుంతలను దాటేందుకు ప్రయత్నించవద్దని హెచ్చరించారు. వర్షం కురుస్తున్న సమయంలో వాహనదారులు అతివేగాన్ని పూర్తిగా నివారించి నెమ్మదిగా వాహనాలు నడపాలని ఎస్పీ సూచించారు. రోడ్లు జారుడుగా ఉండటం, దృశ్యమానత తగ్గడం వల్ల అధిక వేగంతో ప్రయాణిస్తే వాహనం అదుపుతప్పి ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందన్నారు. వాహనాల హెడ్‌లైట్లు, బ్రేకులు, వైపర్లు సక్రమంగా పనిచేస్తున్నాయో ముందుగానే తనిఖీ చేసుకుని, వాహనాల మధ్య సురక్షిత దూరం పాటించాలని సూచించారు. రైతులు పొలాల్లో విద్యుత్ మోటార్లు, తీగలు, ఇతర విద్యుత్ పరికరాల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, తడి చేతులతో విద్యుత్ పరికరాలను తాకవద్దని సూచించారు. ఉరుములు, మెరుపులు సంభవిస్తున్న సమయంలో పొలాల్లో పని చేయకుండా సురక్షిత ప్రదేశాల్లో ఉండాలని తెలిపారు. ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తితే వెంటనే పోలీసు, రెవెన్యూ, అగ్నిమాపక శాఖలు లేదా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని ఎస్పీ కోరారు. ప్రజల భద్రతే ప్రథమ ప్రాధాన్యమని, అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

# విద్యార్థుల టైంకు రాని ఆర్టీసీ బస్సులు : యుఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జగన్

- కాజిపల్లి రోడ్డు మీద విద్యార్థులతో ధర్నా
- మెదక్ ఆర్టీసీ డీఎం స్పందించి బస్సు లను సమయానికి నడిపించాలి



**మెదక్ రూరల్, జులై 4 (జనంసాక్షి):** యుఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జగన్ మెదక్ రాచపల్లి హై స్కూల్ విద్యార్థులకు సమయానికి ఆర్టీసీ బస్సులు రావడంలేదని యుఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జగన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల సమస్యలు తెలుసుకొని రోడ్డు మీద విద్యార్థులతో కలిసి ధర్నా చేస్తూ జగన్ మాట్లాడుతూ. స్కూల్ విద్యార్థులకు సమయానికి జిల్లా లో బస్సు లు రావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు స్కూల్ టైమ్ తొమ్మిధి గంటలకు ఉంటే విద్యార్థులు పది గంటలకు వెళ్తున్నారని పాస్ట్ క్లాస్ మిస్ అవుతున్నారని అన్నారు మెదక్ ఆర్టీసీ డిఎం వెంటనే స్పందించి బస్సులను సమయానికి నడిపించే విధంగా చూడాలని అన్నారు. కనీసం బస్టాండ్ లేని పరిస్థితి ఉందని వర్షం వస్తే తడిసి పోయే విధంగా విద్యార్థులు ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా అన్ని మండలాలలో విద్యార్థులకు ఉదయం 9 గంటలకు బస్సు నడిచే విధంగా ఎమ్మెల్యే చొరవ తీసుకొని విద్యార్థులకు న్యాయం చేయాలని ఆయన తెలియజేశారు.

# దొడ్డి కొమురయ్య త్యాగస్ఫూర్తి చిరస్మరణీయం

- ఎమ్మెల్యే చింత ప్రభాకర్



**సంగారెడ్డి, జులై 4 (జనంసాక్షి):** దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని సండే మార్కెట్ వద్ద ఉన్న దొడ్డి కొమురయ్య కాంస్య విగ్రహానికి సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో తొలి అమరుడిగా నిలిచిన దొడ్డి కొమురయ్య త్యాగం చిరస్మరణీయమని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, ఆత్మగౌరవం, అణచివేతకు వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటం నేటితరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరి రెడ్డి, డాక్టర్ శ్రీహరి, పుష్ప నగేష్, లాడే మల్లేశం, లాడే బాలు, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బిఎల్ఎలకు ఐడిల పంపిణీ



**నిజాంపేట, జులై 4 (జనంసాక్షి):** ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా కాంగ్రెస్ బిఎల్ఎలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం ఐడి కార్డులను పంపిణీ చేశారు. నిజాంపేట మండలం నస్కల్ గ్రామంలో ఐడి కార్డులను మండల అధ్యక్షుడు వెంకట్ గౌడ్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 28 మంది బిఎల్ఎలకు కార్డులను పంపిణీ చేశామన్నారు . దీంట్లో ముగ్గురు సూపర్వైజర్లు పర్యవేక్షణ చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు భాను ప్రకాష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మా గౌడ్, లింగం గౌడ్, నసీరుద్దీన్, లింగం, శ్రీనివాస్, రహీం తదితరులు పాల్గొన్నారు.

# పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య

- ఆయన ఆశయాల సాధనకు కృషి చేద్దాం
- జోగిపేట పట్టణ కురుమ సంఘం అధ్యక్షులు మల్లేశం



**జోగిపేట, జులై4(జనంసాక్షి):** భూమి కోసం, భక్తి కోసం, వెట్టిచాకిరికి విముక్తి కోసం పోరాడి ప్రాణ త్యాగం చేసిన తొలి పోరాట యోధుడు, అమరుడు దొడ్డి కొమురయ్య అని జోగిపేట మున్సిపల్ పట్టణ కురుమ సంఘం అధ్యక్షులు గొర్లకాడి మల్లేశం అన్నారు. శనివారం దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా పట్టణంలోని క్లాక్ టవర్ వద్ద కురుమ సంఘం నాయకులతో కలిసి దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొడ్డి కొమురయ్యను ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. భూస్వాముల, దొరల అరాచకాల నుంచి విముక్తి కోసం విచరిత పోరాటం చేసిన తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని తెలిపారు. పట్టణ కురుమ సంఘం యూత్ అధ్యక్షులు బిర్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ నేటి యువత దొడ్డి కొమురయ్య ఆశయాల సాధనకు కృషి చేయాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారం ఆయన పోరాట స్ఫూర్తితో పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మాసాగోని మల్లేశం, కోశాధికారి ఊస జోగినాథ్, సలహాదారుడు ఉడెంకాడి ఆంజనేయులు, కురుమ సభ్యులు కడల కృష్ణ, సదాశివుడు, మల్లేశం, మాసాగోని మల్లేశం, లక్ష్మణ్, ఎం.శ్రీనివాస్, బి.ఆనంద్, మల్లేశం, ఊస.శివశంకర్, శివ, తులసి తదితరులు పాల్గొన్నారు.

# సర్.. ప్రక్రియలో వేగం పెంచాలి : తహసిల్దార్ శ్రీనివాస్



**నిజాంపేట, జూలై 4 (జనంసాక్షి):** ఎస్ఐఆర్ సర్వే.. ప్రక్రియలో వేగం పెంచాలని, పగడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని తహసిల్దార్ శ్రీనివాస్ సూచించారు. నిజాంపేట మండలం నందగోకుల్, నస్కల్, రాంపూర్ గ్రామాల్లో శనివారం కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సర్వే ప్రక్రియ వేగం పెంచి, ఎన్నికల అధికారులు ఇచ్చిన గడువు లోపల ప్రక్రియను ముగించాలన్నారు. తప్పులు లేకుండా ఇంటింటికి వెళ్లి వివరాలను సేకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఎల్వో జ్యోతి, బిఎల్ఎ నర్సింలు తదితరులు ఉన్నారు.

# రైతు భరోసా నిధుల జమపై సీఎం చిత్రపటానికి పాలాభిషేకం..



**సదాశివపేట, జూలై4(జనంసాక్షి):** రైతు భరోసా నిధులను రైతు ఖాతాల్లో జమ చేసినందుకు కృతజ్ఞతగా సదాశివపేట మండలం వెంకటాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, వెంకటాపురం గ్రామ సర్పంచ్ ఒగ్గు శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, రైతులు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చాట్ల సిద్ధన్న, మండల అధ్యక్షుడు ఒగ్గు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమానికి ప్రాధాన్యతమిస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా కింద ప్రతి ఎకరానికి రూ.6 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపారు. తొమ్మిది రోజుల్లోనే 9 వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ అయ్యే విధంగా, వర్షాకాలం సీజన్లో రైతులకు పెట్టుబడి సాయం కింద ఆసరా అవుతున్నాయని అన్నారు. రైతుబంధు నిధులు విడుదలపై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు మోహన్ గౌడ్, గొల్ల రాములమ్మ లక్ష్మణ్, దుర్గాప్రసాద్, ఉప సర్పంచ్ మహేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మధుకర్ రెడ్డి, యూసుఫ్, మాజీ సర్పంచులు కృష్ణ, నర్సింలు, గ్రామ శాఖ అధ్యక్షుడు సత్యనారాయణ,పట్టణ అధ్యక్షుడు పట్లూరి నాగరాజు గౌడ్, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు మునిపల్లి సత్యనారాయణ,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు శ్రీనివాస్ రెడ్డి, విట్టల్ గౌడ్, బస్వరాజ్, పోచయ్య, లక్ష్మణ్, విజయ్ కుమార్, ప్రేమానందం, హరికాంత్, శ్రీకాంత్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



**పెద్ద శంకరంపేట, జూలై 4 (జనంసాక్షి):** పెద్ద శంకరంపేట మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి శనివారం అందజేశారు. పెద్ద శంకరంపేట మండల పరిధిలోని వీరోజిపల్లి లో నూతనంగా నిర్మించిన పెద్దమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం.. వీరోజిపల్లిలో . పెద్ద శంకరంపేటలో సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. పేట మండల పరిధిలోని 10 గ్రామానికి చెందిన మారుతికి 60 వేల రూపాయలు. జూకల్ గ్రామానికి చెందిన హౌసుల కృష్ణమూర్తికి 60 వేల రూపాయలు. మల్కాపురం గ్రామానికి చెందిన రాజు గౌడ్ కు 10,500 మూసాపేట గ్రామానికి చెందిన మల్లయ్యకు 13,500 శివయ్య పల్లి గ్రామానికి చెందిన సంగమేశ్వరకు 14,500. వీరోచపల్లి గ్రామానికి చెందిన యాదయ్యకు 42,000. . సరిత కు 24000 జ్యోతికి 29,500 రూపాయలు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పేట మాజీ సర్పంచ్ అలుగుల సత్యనారాయణ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సురేష్ గౌడ్ సుభాష్ కోణం అంజయ్య దత్తు, శంకరయ్య, విట్టల్ గౌడ్. ఆయా గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్‌లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి.. పులి మామిడి రాజు



**సదాశివపేట, జూలై4(జనంసాక్షి):** ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర వివరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని తమ వివరాలను నమోదు చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు పులి మామిడి రాజు కోరారు. శనివారం పట్టణంలోని 12వ వార్డు పాతకెరీలో నిర్వహిస్తున సార్ ప్రక్రియలో పులి మామిడి రాజు పాల్గొని ఇంటికి ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ జాబితాల ప్రక్షాళన ప్రక్రియను పారదర్శకంగా సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఇంటికి ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. 18 సంవత్సరాలు పూర్తి చేసిన అర్హులైన యువత కొత్త ఓటర్లుగా నమోదు చేసుకోవాలని సూచించారు. అలాగే ఓటర్ జాబితాలో పేరు, చిరునామా, వయసు తదితర వివరాల్లో మార్పులు ఉన్నవారు సంబంధిత ఫారాల్లో స్పష్టంగా నమోదు చేసి సమర్పించాలని తెలిపారు. ప్రతి ఓటరు తమ వివరాలను సరిచూసుకొని ఖచ్చితమైన సమాచారాన్ని అందించడం ద్వారా ఓటర్ జాబితాల ప్రక్షాళన విజయవంతం అవుతుందని పేర్కొన్నారు. బూతుస్థాయి అధికారులు (బిఎల్‌వోలు) ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ, ఎన్యుమరేషన్ ఫారాల నింపడంలో అవగాహన కల్పించాలని ఆదేశించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## మెలిగిరిపేటలో ఘనంగా మొహరం వేడుకలు..

**- పాల్గొన్న టీజీ ఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి**



**సదాశివపేట జూలై4(జనంసాక్షి):** సదాశివపేట మండలం మెలిగిరిపేట గ్రామంలో శుక్రవారం మొహరం పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు టీజీఐఐసీ చైర్మన్ ముఖ్య అతిథిగా హాజరై పీర్లకు మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొహరం పండుగ కులమతాలకు అతీతంగా నిర్వహించే ఐక్యతా వేడుక అని, ఇలాంటి ఉత్సవాలు ప్రజల్లో సోదరభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ప్రతి ఏడాది మాదిరిగానే ఈసారి కూడా హుస్సేన్ భాష, ఆజాద్, మౌలాలి, మూర్తి, జాలి పీర్లకు భక్తులు మొక్కులు చెల్లించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్ధన్న, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్, అరూర్ సర్పంచ్ నాయి కోటి మధు, సదాశివపేట మున్సిపల్ వైస్ చైర్మన్ చిరు, గ్రామ సర్పంచ్ షాబుద్దీన్, ఉపసర్పంచ్ యాదయ్య, వార్డు సభ్యులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మధుకర్ రెడ్డి, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు. కులమతాలకు అతీతంగా అల్లావు ఆడుతూ సంబరాలు జరుపుకోగా, ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ఎలుగుబంటి వేషధారణ గ్రామస్తులను అలరించింది.

## దొడ్డి కొమరయ్య వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి

**సంగారెడ్డి, జులై 4 (జనంసాక్షి):** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరవీరుడు దొడ్డి కొమరయ్య వర్ధంతి సందర్భంగా శనివారం సంగారెడ్డి పట్టణంలోని దొడ్డి కొమురయ్య విగ్రహానికి టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా రైతుల హక్కుల కోసం దొడ్డి కొమరయ్య చేసిన పోరాటం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం, రైతుల ఆత్మగౌరవం కోసం ఆయన తన ప్రాణాలను అర్పించడం ఎంతో గొప్ప త్యాగమని కొనియాడారు. దొడ్డి కొమరయ్య ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ ప్రజాసేవకు అంకితభావంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి దారి చూపిన ఉద్యమాలకు సాయుధ రైతాంగ పోరాటం బలమైన పునాదిగా నిలిచిందని, ఆ పోరాటంలో దొడ్డి కొమరయ్య చేసిన త్యాగాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని నిర్మలా జగ్గారెడ్డి పేర్కొన్నారు. అమరవీరుల ఆశయాలను కాపాడుతూ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సంగారెడ్డి నియోజకవర్గ కన్వీనర్ చేర్యాల ఆంజనేయులు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత కిషన్, సంగారెడ్డి మున్సిపల్ ఛైర్ పర్సన్ కూన వనిత సంతోష్,



బ్లాక్ ప్రెసిడెంట్ జార్జ్, మాజీ బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ చిద్రుప్ప రఘు గౌడ్, టౌన్ ప్రెసిడెంట్ కిరణ్ గౌడ్, నాయకులు కూన సంతోష్, రాంరెడ్డి, కౌన్సిలర్లు రమేష్, శైలేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వీరోజిపల్లిలో పెద్దమ్మ తల్లి ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు



**పెద్ద శంకరంపేట, జూలై 4 (జనం సాక్షి):** పెద్ద శంకరంపేట మండల పరిధిలోని విరోజిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన పెద్దమ్మ తల్లి ఆలయంలో నూతన అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన. శిఖర ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమాలు శనివారం వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్ఛారణలతో ఘనంగా నిర్వహించారు.. గణపతి పూజ పుణ్యాహవాచనం. వాస్తు నవగ్రహ పూజ. అమ్మవారి ప్రతిష్టాపన. జల ధాన్య దివా సములు హోమం తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. స్థానిక పురోహితులు గుడి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు.. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మన్నె కృష్ణ. గ్రామ పెద్దలు రవీందర్ వీరేశం అమర్ శివకుమార్ నరసింహులు సాయిలు ముదిరాజ్ సంఘం సభ్యులు అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలి

**- చేర్యాలలో ఘనంగా దొడ్డి కొమరయ్య వర్ధంతి వేడుకలు**




**చేర్యాల, జులై 04 (జనంసాక్షి):** దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలని కురుమ సంఘం రాష్ట్ర నాయకులు మీస సత్యనారాయణ, అందే అశోక్, ఒగ్గు మల్లేశం లు డిమాండ్ చేశారు. శనివారం చేర్యాల మండల కేంద్రంలోని అంగడి బజార్ వద్ద తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమరయ్య 80వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నాడు భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం సాగినటువంటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో దున్నేవాడికే భూమి కావాలని 10 లక్షలు ఎకరాల భూములను పేదలకు పంచి 4500 మంది కమ్యూనిస్టులు రక్త తర్పణం చేశారని, ఆ పోరాటంలో రైతుల ధాన్యాన్ని దోచుకొని అరాచకాలు చేస్తున్న దేశ్ ముఖ్ దొరలు, నిజాం రజాకార్లను ఎదురొడ్డి దొరల గడీలను కూల్చిన గొప్ప వీరుడు తెలంగాణ భగత్ సింగ్, చేగువేరా అని కొనియాడారు. ఆ పోరాటంలో ముందు వరుసలో నిలిచిన దొడ్డి కొమురయ్యపై రజాకారులు జరిపిన కాల్పుల్లో నేలకొరిగి తెలంగాణ తొలి అమరుడు గా నిలిచారని గుర్తు చేశారు. ఆయన పోరాట స్ఫూర్తితో ముందుకు సాగాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి దొడ్డి కొమురయ్య కౌశీస్య విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం, వివిధ పార్టీల నాయకులు కామల్ల అనిల్, శివగారి అంజయ్య, ఈరి భూమయ్య, యాట భిక్షపతి,బండారి అంజయ్య, సూర్న శ్రీకాంత్, అందె చందు, శెట్టె బాపురాజు, తిగుల్ల కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కౌడిపల్లిలో జర్నలిస్టు బర్లరాజు రెండవ వర్ధంతి కార్యక్రమం

**- కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ కార్యక్రమం**

**- రాజు మృతి కుటుంబానికి తీరని లోటు**

**- ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నాగరాజు చార్మి**



**కౌడిపల్లి జూలై 04,(జనంసాక్షి):** మెదక్ జిల్లా మండల కేంద్రమైన కౌడిపల్లి లో జర్నలిస్టు బర్లరాజు రెండవ వర్ధంతి కార్యక్రమాన్ని కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు. మొదటగా వారి స్వగృహంలో రాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ స్మృతి, చేతుల మీదుగా పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రామానంద చటర్జీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నాగరాజు చారి మాట్లాడుతూ... ఓరుగల్లు నైన్ న్యూస్ లో జర్నలిస్టుగా వీధులు నిర్వహిస్తూ గత రెండు సంవత్సరాల క్రితం ఏడుపాయల వనదుర్గ భవాని అమ్మవారి దర్శన నిమిత్తం వెళ్లి ప్రమాదవశాత్తు డ్యాంలో పడి నీట మునిగి మరణించడం చాలా బాధాకరమైన విషయం అన్నారు. ఆయన జర్నలిస్టుగా ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండి అందించిన సేవలు మరువలేని అన్నారు. రాజు మరణం కుటుంబానికి తీరనిలోటు అన్నారు. అనంతరం రాజు సగృహంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కౌడిపల్లి గౌడ సంఘం అధ్యక్షులు చంద్రం కిషోర్ గౌడ్, కారోబర్ ఎల్లం, ఓం విశ్వకర్మ టీవీ ఛానల్ ఎండి కొండోజు నరసింహ చారి, తోపాటు కుటుంబ సభ్యులు, రాజు స్నేహితులు, తదితరులు పాల్గొన్నారు.

## విశ్వేశ్వరయ్య మెమోరియల్ స్కూల్‌లో అబాకస్, వేదిక్ మ్యాథ్స్, I.I.T కిట్ల పంపిణీ



**గద్వాల, జులై 3(జనంసాక్షి):** గద్వాల జిల్లా కేంద్రంలోని విశ్వేశ్వరయ్య మెమోరియల్ హైస్కూల్ నందు విద్యార్థుల విద్యా ప్రమాణాలను, గణిత నైపుణ్యాలను పెంపొందించే ఉద్దేశంతో శనివారం ప్రత్యేక కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా పాఠశాల యాజమాన్యం విద్యార్థులకు I.I.T. ఫౌండేషన్ మెటీరియల్, వేదిక్ మ్యాథ్స్ (వేద గణితం), మరియు అబాకస్ పుస్తకాలు, లెర్నింగ్ కిట్లను ఉచితంగా పాఠశాల విద్యాకమిటి ఛైర్మన్ పి.సాయిబాబ,గంజ్ మర్చంట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆర్. మహేశ్వర్ రెడ్డి మరియు పాఠశాల విద్యాకమిటి చేతుల మీదుగా పంపిణీ చేసింది. గణిత భయం దూరం చిన్న వయసు నుంచే విద్యార్థులలో గణితం పట్ల ఉన్న భయాన్ని పోగొట్టడానికి, ఒత్తిడి లేని వేగవంతమైన లెక్కల సాధన కోసం అబాకస్, వేదిక్ మ్యాథ్స్ కిట్లు ఎంతో దోహదపడతాయని పాఠశాల నిర్వాహకులు తెలిపారు. భవిష్యత్తు పోటీ పరీక్షలకు పునాది ఉన్నత తరగతుల విద్యార్థులు జాతీయ స్థాయి ఐఐటీ,నీట్ వంటి పోటీ పరీక్షల్లో రాణించడానికి ఈ ఫౌండేషన్ స్టడీ మెటీరి యల్స్ బలమైన పునాదిగా మారుతాయని ఉపాధ్యాయులు పేర్కొ న్నారు. నైపుణ్యాధారిత విద్య ప్రస్తుత పోటీ ప్రపంచంలో కేవలం అక డమిక్ చదువులే కాకుండా, ఇలాంటి అదనపు నైపుణ్యాలు విద్యార్థుల ఏకాగ్రతను, జ్ఞాపకశక్తిని మరియు ఐక్యూ స్థాయిలను పెంచుతాయని వక్తలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయ బృందం, పెద్ద సంఖ్యలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. కిట్లు అందుకున్న విద్యార్థులు పాఠశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## పిఆర్‌డి, డిఎలు వెంటనే అమలు చేయాలి



**కృష్ణ, జూలై 4 (జనంసాక్షి):** ఉపాధ్యాయులకు వెంటనే 51 శాతం పి ఆర్‌సి, 6 డిఎలు, పెండింగ్ బిల్లులు చెల్లించాలని తపస్ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం కృష్ణ శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం తహసీల్దార్ శ్రీనివాస్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ 51శాతం పి ఆర్ సి, 6 డి ఎ లను విడుదల చేయాలని పెండింగ్ బిల్లులు చెల్లించాలని, టీచింగ్, నాన్-టీచింగ్ ఖాళీల భర్తీ చేయాలని, పదోన్నతులు, బదిలీలు చేపట్టాలని,సి పి ఎస్ రద్దు చేసి ఓ పి ఎస్ అమలు చేయాలని,ఎస్ ఎస్ ఎ ఉద్యోగుల సమస్యల పరిష్కారం, ఎం టి ఎస్ వ్యవస్థ అమలు చేయాలని, ఇతరఉపాధ్యాయ-ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు... ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్, జిల్లా సహకార్య దర్శి సత్యం రెడ్డి తపస్ కృష్ణ మండల అధ్యక్షుడు రమేష్, మండల ప్రధాన కార్యదర్శి మోహన్ గౌరవ అధ్యక్షుడు నర్మదా, సంఘ నాయకులతో పాటు పలువురు సంఘ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జిల్లా మహాసభ దద్దరిల్లిలా జర్నలిస్టులు తరలి రావాలి

**- ఈ నెల 9న టియుడబ్ల్యూజే సంగారెడ్డి జిల్లా మహాసభ**
**- సదాశివపేటలో మహాసభ పోస్టర్ ఆవిష్కరణ**
**- టియుడబ్ల్యూజే నాయకులు మల్లేశం, హాజీ**




**సంగారెడ్డి బ్యూరో, జూలై 04(జనంసాక్షి):** జర్నలిస్టుల హక్కుల సాధన కోసం ఈనెల 9న జిల్లా కేంద్రమైన సంగారెడ్డి టీఎన్జీవోస్ భవన్ లో నిర్వహించనున్న టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా మహాసభ దద్దరిల్లేలా జర్నలిస్టులు భారీ సంఖ్యలో తరలిరావాలని టియుడబ్ల్యూజే నాయకులు మల్లేశం, హాజీ పిలుపునిచ్చారు. శనివారం సదాశివపేట పట్టణంలోని బసవ సేవా సదన్ హాల్లో మునిపల్లి, సదాశివపేట జర్నలిస్టులతో సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ముందుగా జిల్లా మహాసభకు సంబంధించిన వాల్ పోస్టర్ ను జర్నలిస్టులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ... గతంలో ఎన్నడూ లేని విధంగా ఈనెల 9న జరగనున్న జిల్లా మహాసభకు జిల్లాలోని జర్నలిస్టులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మహాసభకు రాష్ట్ర నాయకులు హాజరై జర్నలిస్టులకు సంబంధించిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తారన్నారు. అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలాలు, హెల్త్ కార్డుల సాధన కోసం మహాసభ వేదిక కానున్నదని వారు తెలిపారు. మహాసభకు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలను జిల్లా నాయకులు ఆహ్వానించడం జరిగిందని తెలిపారు. 9న జరిగే జిల్లా మహాసభకు సంగారెడ్డి జిల్లాలోని అన్ని మండలల జర్నలిస్టును పెద్ద సంఖ్య లో సమయానికి టీఎన్జీవోస్ భవన్ చేరుకోవాలని పిలుపునిచ్చారు. సమావేశంలో టియుడబ్ల్యూజే నాయకులు జయరాములు, శివకుమార్, అంజయ్య ,రాజు,సంగమేశ్వర, మహేష్ బాబు, సమీ పాల్గొన్నారు.

## ఈ నెల 6 న వరల్డ్ జూనోసిస్ డే సందర్భంగా ఉచిత రెబీస్ టీకాల కార్యక్రమం

**నాగర్ కర్నూల్, జూలై 4 (జనంసాక్షి):** ప్రతి సంవత్సరం జూలై 6న నిర్వహించే వరల్డ్ జూనోసిస్ డే సందర్భంగా పెంపుడు జంతువులకు ఉచితంగా రెబీస్ టీకాలు వేయనున్నట్లు నాగర్‌కర్నూల్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ జ్ఞాన శేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. జంతువుల నుంచి మనుషులకు సంక్రమించే వ్యాధులపై ప్రజల్లో అవగాహన పెంపొందించడమే వరల్డ్ జూనోసిస్ డే ముఖ్య ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా రెబీస్ వ్యాధి ప్రాణాంతకమైనదని, కుక్కలు, పిల్లులు వంటి పెంపుడు జంతువులకు సకాలంలో టీకాలు వేయించడం ద్వారా ఈ వ్యాధిని పూర్తిగా నివారించవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో ప్రత్యేకంగా ఉచిత రెబీస్ టీకాల కార్యక్రమాన్ని ఉదయం 9 గంటల నుండి 1 గంట వరకు నిర్వహిస్తున్నామని, పెంపుడు జంతువుల యజమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ జంతువులకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని కోరారు. రెబీస్ నివారణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని, జంతువులు అసాధారణ ప్రవర్తన కనబరిస్తే వెంటనే పశువైద్యులను సంప్రదించాలని సూచించారు. అలాగే కుక్క లేదా ఇతర జంతువు కరిచిన వెంటనే గాయాన్ని సబ్బు, నీటితో బాగా కడిగి, ఆలస్యం చేయకుండా సమీప ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించి అవసరమైన చికిత్స, రెబీస్ వ్యాక్సిన్ తీసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వరల్డ్



జూనోసిస్ డే సందర్భంగా ప్రతి ఒక్కరూ జంతు ఆరోగ్యం, ప్రజారోగ్య పరిరక్షణకు సహకరించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ జ్ఞాన శేఖర్ పిలుపునిచ్చారు.

# శ్రీ తిమ్మప్ప స్వామికి వెండి పాదాలు బహూకరణ

**మల్దకల్, జులై 4(జనంసాక్షి):** ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి రాయచూరుకి చెందినగదర్ బేట్టప్పపద్మావతమ్మ దంపతులు 524 గ్రాములు దాదాపు రూ. 1,70,000 ల విలువగల వెండి పాదాలను శ్రీ తిమ్మప్ప స్వామికి శనివారం బహూకరించారు.దేవాలయ వ్యవస్థాపక వంశీయుడు శ్రీ కృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాద రావు,ఈవో సత్య చంద్రారెడ్డి సూచన మేరకు ఆలయ అర్చకులకు అందించగా శ్రీ స్వామివారి పాదముల చెంత ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం దాతలకు స్వామివారి శేష వస్త్రం చిత్రపటం తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ





కార్యక్రమంలో దాత కుటుంబంతోపాటు అర్చకులు రవి, చంద్రశేఖర రావు, వాల్మీకి పూజారులు,ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కపాస్ కాంతి కార్యక్రమంలో హెచ్‌డీపీఎస్, ఐసీఎం విత్తనాల పంపిణీ

**- శాస్త్రీయ పద్ధతులతో పత్తి సాగు చేసి అధిక దిగుబడులు సాధించాలి**
**- మండల వ్యవసాయ అధికారి రమేష్**



**ఉప్పునూతల, (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న మిషన్ ఫర్ కాటన్ ప్రొడక్టివిటీ (కపాస్ కాంతి) కార్యక్రమంలో భాగంగా పత్తి సాగు చేసే రైతులకు హెచ్‌డీపీఎస్ (HDPS), ఐసీఎం (ICM) విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పత్తిలో అధిక సాంద్రత సాగు విధానం (ఎఱూూ) ద్వారా తక్కువ అంతరంతో (క్లోజర్ స్పేసింగ్) సాగు చేయడం వల్ల ఎకరాకు మొక్కల సంఖ్య పెరిగి అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. రైతులు వ్యవసాయ శాఖ సూచించిన శాస్త్రీయ సాగు విధానాలను అనుసరించడంతో పాటు సమతుల్య ఎరువుల వినియోగం, సమగ్ర పంట యాజమాన్య (ICM) పద్ధతులను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. హెచ్‌డీపీఎస్, ఐసీఎం విత్తనాలు పొందిన రైతులు తప్పనిసరిగా లిలిఅధిక సాంద్రత సాగు విధానం (ఎఱూూ)లిలిలోనే పత్తి సాగు చేయాలని తెలిపారు. ఇతర పద్ధతుల్లో సాగు చేసినట్లు గుర్తించినట్లయితే సంబంధిత నిబంధనల ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వ పథకాల కింద అందించే ప్రయోజనాలు నిలిపివేయబడతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు శ్రీనివాసులు (ఉప్పునూతల), మంగమ్మ రతన్ (దేవదారికుంట), మహేష్ సింగ్ (తిప్పాపూర్), నారాయణ (సూర్య తండా), జగతమ్మ (కొరటికల్), శ్రీలత (పెనిమెల్ల), మున్య (లత్తీపూర్), మండల నాయకులు లక్ష్మీనారాయణ, నరసింహా రెడ్డి, నారాయణ రెడ్డి, వ్యవసాయ శాఖకు చెందిన వ్యవసాయ విస్తరణ అధికారులు మంజుల, చిన్య, సంతోష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసిన సర్పంచ్ బిగుల్ల మోహన్



**బెజ్జంకి, జూలై 4,(జనంసాక్షి):** మండలంలోని కల్లేపల్లి గ్రామ అభివృద్ధి కోసం అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని కోరుతూ కల్లేపల్లి గ్రామ సర్పంచ్ బిగుల్ల మోహన్ శనివారం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను వారి క్యాంపు కార్యాలయంలో కలిసి గ్రామ అభివృద్ధి కోసం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామంలో నూతన అంగన్‌వాడీ భవనం నిర్మాణం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(జడ్పీహెచ్ఎస్)కు నూతన భవనం మంజూరు చేయడంతో పాటు ప్రాథమిక పాఠశాలకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ను కోరామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పులి కృష్ణ,బిగుల్లా రాజయ్య,రొడ్డ ఐలయ్య,జనగాం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాతకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**- కాంగ్రెస్ యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి అందే నానిబాబు**



**చేర్యాల, జులై 04 (జనంసాక్షి) :** చేర్యాల పట్టణంలోని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి రైతులకు ఉచితంగా విత్తనాలు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు ఉచితంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పత్తి విత్తనాలు, కందులు సబ్సిడీతో ప్రభుత్వం ఇవ్వడం జరుగుతుందన్నారు. చేర్యాల పట్టణంలో అగ్రోస్ రైతు సేవ కేంద్రం వద్ద ప్యాకెట్‌లు పంపిణీ చేశారు. జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అందే నాని బాబు, పట్టణ కార్యదర్శి చింతల మల్లేశం, సందిటి రాజశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, చేర్యాల మండల గ్రామీణ ప్రాంత రైతులకు ఇవ్వడం జరిగిందన్నారు.

## బాధిత కుటుంబానికి మూడు లక్షల రూపాయల ఎల్ ఓసీ అందజేసిన మాజీ సర్పంచ్ బిక్షపతి



**చేర్యాల, జూలై 04 (జనంసాక్షి):** వీరన్నపేట గ్రామానికి చెందిన ముసిని మాధవి తండ్రి శ్రీశైలంకి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ హాస్పిటల్లో చేరిన సమయంలో బాధితురాలికి అవసరమైన ఆసుపత్రి ఖర్చులకు కొద్ది రోజుల క్రితం రెండు లక్షల అందజేయగా రెండవసారి శనివారం రోజు వీరన్న పేట మాజీ సర్పంచ్ కొండపాక బిక్షపతి స్వయంగా వెళ్లి మూడు లక్షల రూపాయల ఎల్‌ఓసి ని నిమ్స్ హాస్పిటల్ కి అందజేశారు. ఈ సందర్భంగా బాధ్యత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ.. ఎల్ ఓ సి రావడానికి సహకరించిన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి ప్రత్యేకమైన ధన్యవాదములు తెలుపుతూ మాజీ సర్పంచ్ కొండపాక బిక్షపతి మాకు అండగా ఉన్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉద్యమ నాయకుడు వెంకటేశం గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు

**- కేక్‌కట్ చేసి శాలువాతో సన్మానం**



**గుమ్మడిదల,జూలై 4(జనంసాక్షి):** ఉమ్మడి జిన్నారం మండల ఉద్యమ నాయకుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు జిన్నారం వెంకటేశం గౌడ్ జన్మదిన వేడుకలు శనివారం గుమ్మడిదలలో నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు వెంకటేశం గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేయించి శాలువాతో ఘనంగా సన్మానించారు. తెలంగాణ ఉద్యమం నుంచి పార్టీ బలోపేతం వరకు వెంకటేశం గౌడ్ అందించిన సేవలను నాయకులు కొనియాడారు.

ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులోనూ ప్రజలకు సేవలందిస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని తాసిల్దార్‌కు వినతి




**పెద్ద శంకరంపేట, జూలై 4 (జనంసాక్షి):** ఉదయం ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పెద్ద శంకరంపేట తపస్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో శనివారం తపస్ మండల అధ్యక్షుడు సత్య కుమార్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు శనివారం ఇన్చార్జి తాసిల్దార్ ప్రభుదాసు వినతి పత్రం సమర్పించారు.. ఈ సందర్భంగా తపస్సు మండల అధ్యక్షుడు సత్యకుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయ ఉద్యోగుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని పిండి డి ఏ లను పిఆర్సి తదితర  సమస్యలను వెంటనే పరిష్కరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తపస్సు మండల ప్రధాన కార్యదర్శి ప్రవీణ్. ఉపాధ్యక్షులు సచిన్ కుమార్. బాధ్యులు కాన్షిరాం లక్ష్మణ్ అనురాధ సంపూర్ణ ప్రతిభ శ్రీనివాస్ ఉదయ్ కుమార్ అధిక సంఖ్యలో ఉద్యోగ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సలహాదారు ఉద్యోగానికి దరఖాస్తుల ఆహ్వానం

**సంగారెడ్డి ప్రతినిధి, జూలై 4(జనంసాక్షి):** సంగారెడ్డి ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలోని ఎయిడ్స్ చికిత్స కేంద్రంలో సలహాదారు ఉద్యోగాన్ని ఒప్పంద పద్ధతిలో భర్తీ చేయనున్నట్లు ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ మురళీకృష్ణ తెలిపారు. ఈ ఉద్యోగానికి దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు సామాజిక సేవలో పీజీ విద్యను పూర్తి చేసి ఉండాలని, ముఖ్యంగా వైద్య మరియు మానసిక సామాజిక సేవలో అర్హత కలిగిన వారికి ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. పై అర్హతలు లేని పక్షంలో సామాజిక శాస్త్రంలో పీజీ పూర్తి చేసిన అభ్యర్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఎయిడ్స్ బాధితులతో పనిచేసిన అనుభవం ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. అలాగే కంప్యూటర్ వినియోగం, కార్యాలయ నిర్వహణకు సంబంధించిన ప్రాథమిక పరిజ్ఞానం, అంతర్జాల వినియోగం, విద్యుద్దపాల నిర్వహణలో నైపుణ్యాలు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. అర్హులైన అభ్యర్థులు తమ పూర్తి వివరాలతో కూడిన దరఖాస్తులను ఈ నెల 11వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు సంగారెడ్డి ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలోని ఎయిడ్స్ చికిత్స కేంద్రంలో సమర్పించాలని తెలిపారు. ఈ నియామకం పూర్తిగా ఒప్పంద పద్ధతిలో ఉండగా, ఎంపికైన అభ్యర్థికి నెలకు రూ.21 వేల వేతనం చెల్లించనున్నట్లు డాక్టర్ మురళీకృష్ణ వెల్లడించారు. అర్హతలు కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని గడువు లోగా దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.

## అనుమతి లేకుండా కలప ఉంటే కేసులు నమోదు చేస్తాం



**తూప్రాన్, జూలై 3(జనంసాక్షి):** అనుమతి, పర్మిషన్ లేకుండా సామిల్ లో కలపను ఉంచిన చర్యలు తీసు కుంటామని డివిజన్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అంబర్ సింగ్ తెలిపారు. పోతరాజు పల్లి శ్రీనివాస సామిల్ సందర్శించిన సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. పర్మిషన్ లేకుండా ఎవరు ఎక్కడైనా కలపను ఉంచుకోవద్దని కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎక్కడ అయిన సరే అధికారుల పర్మిషన్ లేకుండా ఆన్లైన్ పర్మిషన్ లేకుండా చెట్లను నరికి వేస్తే ఎవరైనా సరే ఉపేక్షించేది లేదని అన్నారు .చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని ఆయన తెలిపారు.

## చిల్డ్రన్ హోమ్‌ను సందర్శించిన డిఎల్ఎస్ఏ సెక్రెటరీ ఏ.శ్రీదేవి



**నాగర్ కర్నూల్, జూలై 4 (జనంసాక్షి):** రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్ కర్నూల్ ఆధ్వర్యంలో శనివారం నాడు నాగర్ కర్నూల్ పట్టణంలోని లోని జ్ఞానేశ్వర వాస్తల్య మందిరం చిల్డ్రన్ హోమ్ (బాలురు)ను ఏ. శ్రీదేవి సెక్రెటరీ డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ నాగర్‌కర్నూల్ సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా చిన్నారులతో మాట్లాడుతూ, వారి యోగ క్షేమాలను తెలుసుకోవడం జరిగింది. వారికి మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారా అని అడిగారు. వారిచే పాటలు పాడించి వారిని ఉత్సాహపరచడం జరిగింది. జీవితంలో విద్యార్థి దశ అనేది కీలక దశ కాబట్టి అందరూ చక్కగా చదువుకొని జీవితంలో గొప్ప స్థాయికి చేరుకోవాలి అని అన్నారు. వారికి ఏమైనా సహాయం కావాలంటే మా సంస్థ తరఫున సహాయ సహకారాలు అందిస్తాం అని అన్నారు.

ఈ సందర్భంగా చిన్నారులకు అరటి పండ్లు, బిస్కట్ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ ఆర్య డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్, చిల్డ్రన్ హోమ్ నిర్వాహకులు, చిన్నారులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమరయ్య ధైర్యసాహసాలు భావితరాలకు ఆదర్శం

**- సంగారెడ్డిలో దొడ్డి కొమరయ్యకు ఘన నివాళి**

**- కలెక్టర్ ప్రతీక్ జైన్**





**సంగారెడ్డి ప్రతినిధి, జూలై 4(జనంసాక్షి):** దొడ్డి కొమరయ్య ధైర్యసాహసాలు భావితరాలకు ఆదర్శం కావాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. శనివారం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య వర్ధంతిని పురస్కరించుకొని  జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణంలోని పోతిరెడ్డిపల్లి చౌరస్తాలో ఉన్న దొడ్డి కొమరయ్య విగ్రహానికి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ...దొడ్డి కొమరయ్య తెలంగాణ రైతాంగ ఉద్యమ చరిత్రలో చెరగని ముద్ర వేసిన మహనీయుడని, ఆయన త్యాగం, ధైర్యసాహసాలు భావితరాలకు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి జగదీష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, వివిధ కుల సంఘాల నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొని దొడ్డి కొమరయ్యకు ఘనంగా నివాళులర్పించారు.

## అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం పరిధిలో డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభం

**- ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మదన్మోహన్**




**నాగర్ కర్నూల్ జూలై 4 (జనంసాక్షి):** డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం పరిధిలో 2026 సంవత్సరానికి డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి నాగర్‌కర్నూల్ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మదన్ మోహన్, విశ్వవిద్యాలయపు అధ్యయన కేంద్ర సమన్వయకర్త ఎం. అంజయ్య ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం స్థానిక ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులు, అధ్యాపకుల సమక్షంలో అడ్మిషన్లకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇంటర్, ఐటీఐ లేదా ఏదేని రెండేళ్ల డిప్లమా కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులు అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా డిగ్రీ కోర్సులకు దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించారు. ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ, రెగ్యులర్ డిగ్రీకి సమానమేనని, విద్యార్థులు ఎలాంటి అపోహలు పెట్టుకోకుండా అభ్యర్థించాలన్నారు. వచ్చే ఆగస్టు 7 వరకు ఓపెన్ డిగ్రీ కోర్సులో ప్రవేశం పొందాలని సూచించారు. అదే విధంగా 2వ మరియు 3వ సంవత్సర విద్యార్థులు కళాశాలలో సంప్రదించిన అనంతరం అడ్మిషన్ ఫీజు చెల్లించాలన్నారు. అడ్మిషన్ కోసం విద్యార్థులు 10వ తరగతి మెమో, ఇంటర్ మెమో లేదా ఇతర అర్హతల సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు, కుల ధృవీకరణ పత్రం, పాస్‌పోర్ట్ ఫోటో దరఖాస్తుకు సమర్పించాల్సి ఉంటుందన్నారు. ఏదైనా విద్యార్థులకు సందేహాలు ఉన్నచో 7382929779 నంబర్ లేదా నెల్లికొండ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో సంప్రదించాలని తెలిపారు.

## పశువులకు ఎల్ఎస్‌డి టీకాలు తప్పనిసరిగా వేయించాలి...

**- వైద్యాధికారి రమణ సిద్ధార్థ**

**కృష్ణ,జులై 4, (జనంసాక్షి):** మండలం ఫరిధిలో పశువులను ముద్ద చర్మవ్యాధి ఎల్ ఎస్ డి నుంచి రక్షించేందుకు జూన్ 30 నుండి జులై 20 వరకు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమాన్ని పశువైద్యాధికారి రమణ సిద్ధార్థ, సీనియర్ అసిస్టెంట్ లింగప్ప ఆధ్వర్యంలో చేపట్టగా పశువులకు ఎల్ఎస్‌డి నివారణకు  హిందుపూర్‌లో 100 అవులకు, టీకాలు వేశారు. సందర్భంగా పశు వైద్యాధికారి మాట్లాడుతూ ఎల్ ఎస్ డి వ్యాధి సోకిన పశువుల చర్మంపై దద్దుర్లు, ఏర్పడానికి పాలు ఆకలి మందగించి, పాల ఉత్పత్తి గణనీయంగ తగ్గుతుందని తెలిపారు. వ్యాధి వ్యాప్తిని అరికట్టేందుకు ప్రతి రైతు తమ పశువులకు తప్పనిసరిగా వెయించాని సూచించారు. ఎల్ ఎస్ డి కారణంగా పశువులకు అనారోగ్యానికి గురికావడం, కొన్నిసార్లు మృతి చెందడం, లేదా ఉత్పత్తి తగ్గిపోవడం వల్ల రైతులు ఆర్థిక నష్టాలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. అందువలన ప్రతి పోషకుడు నిర్లక్ష్యం చేయకుండా, టీకాలు వేయించి తమ పశు సంపదను సంరక్షించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు పశు



వైద్యాధికారి రమణ సిద్దర్థ, సీనియర్ అసిస్టెంట్ లింగప్ప గ్రామ ప్రతినిధులు, పశు పోషకులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమరయ్య పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలి

**- జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ మధు మోహన్**



**గద్వాల నడిగడ్డ, జులై 4(జనంసాక్షి);** దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ మధు మోహన్ అన్నారు. శనివారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి నిర్మూలన కోసం దొడ్డి కొమురయ్య చేసిన త్యాగం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు.అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం ఆయన చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.దొడ్డి కొమురయ్య సేవలను గుర్తిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఆయన జయంతి, వర్ధంతిని అధికారికంగా నిర్వహించడం గర్వకారణమని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, సాధికారతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ వివిధ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని జిల్లా అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు,జిల్లా బిసి సంక్షేమ అధికారి అక్బర్ పాషా,వివిధ శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొని దొడ్డి కొమురయ్యకు నివాళులర్పించారు.

## సీఎంఆర్ఎఫ్ కింద

# లబ్ధిదారులకు 39 లక్షల 42 వేల రూపాయల విలువైన చెక్కుల పంపిణీ..

**- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



**పటాన్చెరు, జులై 4 (జనంసాక్షి):** ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) నిరుపేదలకు వరప్రదాయనిగా నిలుస్తోందని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలు, డివిజన్లు, మున్సిపాలిటీలకు చెందిన 91 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 39 లక్షల 42 వేల రూపాయల విలువైన చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే జిఎంఆర్ పంపిణీ చేశారు.

**ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ...** ఆర్థికంగా వెనుకబడిన పేద కుటుంబాలకు అత్యవసర వైద్య చికిత్సలు, ప్రమాదాలు, ఇతర క్లిష్ట పరిస్థితుల్లో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అందుతున్న ఆర్థిక సహాయం అండగా నిలుస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా అనేక నిరుపేద కుటుంబాలు ఆర్థిక భారం నుంచి ఉపశమనం పొందుతున్నాయని అన్నారు. నియోజకవర్గంలోని ప్రజలకు అవసరమైన సంక్షేమ పథకాలను చేరవేయడంలో కట్టుబడి ఉన్నామని, అర్హులైన ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, అంతిరెడ్డి, శ్రీకాంత్, నారాయణరెడ్డి, దుర్గారెడ్డి, రామచందర్, మేరాజ్ ఖాన్, వెంకటేష్, వెంకటేష్ నాయక్, నిజాముద్దీన్ బాబా, సల్మాన్, వినోద్, రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో ప్రజా సమస్యలపై ఉద్యమాలు కొనసాగిస్తాం

**- సీపీఎం మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్**



**బెజ్జంకి,జూలై 4,(జనంసాక్షి):** మండల కేంద్రంలో అంబేద్కర్ కూడలి వద్ద శనివారం సీపీఎం మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సీపీఎం మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో దొడ్డి కొమురయ్య భూమి, భుక్తి, వెట్టిచాకిరి నిర్మూలన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుడని అన్నారు. ఆయన త్యాగం తెలంగాణ ప్రజల్లో పోరాట స్ఫూర్తిని నింపిందని,నైజాం పాలనకు,భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా ప్రజలను ఉద్యమ బాట పట్టించిందని పేర్కొన్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో కూడా దొడ్డి కొమురయ్య ఆశయాలు,పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలను మరింత బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు సంఘ ఎల్లయ్య,బొమ్మిడి సాయి కృష్ణ,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు వడ్లూరి పరుశరాములు,దాచారం ఉపసర్పంచ్ దీటి బాల నర్సయ్య,బోనగిరి లింగం,రామంచ కనకయ్య, రమేష్, చంద్రయ్య, రాజు, తిరుపతి, నరసయ్య, ఎల్లయ్య, ముత్యం పాల్గొన్నారు.

# సీఎం బహిరంగ సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు



**వెల్దండ జులై 04 (జనంసాక్షి):** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా మిడ్జిల్ మండల పరిధిలోని ఊర్కొండ పేట గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభకు వెల్దండ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ర్యాలీగా బయలుదేరారు.అంతకుముందు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభకు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర విద్యా కమిటీ సభ్యులు డాక్టర్ వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు ఎన్నం భూపతిరెడ్డి, కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమా మనీలా సంజీవ్ కుమార్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు హరికిషన్ నాయక్, వెల్దండ సర్పంచ్ మట్ట యాదమ్మ మట్ట వెంకటయ్య గౌడ్, అన్వర్ పాషా, సత్తూరి ప్రసాద్ గౌడ్, కేశమల్ల అనూష కృష్ణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ చల్లా వెంకట్ రెడ్డి,కొయ్యల పుల్లయ్య, ఎండి రషీద్ గుద్దేటి కిష్టాల్, పురుషోత్తం చారి, బొల్లంపల్లి ఉపసర్పంచ్ రామకృష్ణ, కాసోజు బ్రహ్మచారి, యాదయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు శివ నాయక్, మోత్య నాయక్,పకాడి రామాంజనేయులు, పకాడి వినోద్ కుమార్, ముదిగొండ రమేష్ మారేపల్లి శ్రీను, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు బాదేపల్లి మల్లయ్య,భరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఒక క్లిక్‌తో పోయిన డబ్బు.!



**రాజోలి, జులై 4 (జనంసాక్షి):** రాజోలి గ్రామానికి చెందిన ధర్మతేజ కూలి పనులు చేసి సంపాదించిన డబ్బును మిత్రుడికి ఫోన్‌పే చేయబోయి పొరపాటున వేరే నంబర్‌కు పంపించాడు. దీంతో ఆందోళన చెందిన అతడు రాజోలి పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించాడు. వెంటనే స్పందించిన ఏఎస్ఐ ప్రేమ్ కుమార్, కానిస్టేబుల్ హుస్సేన్ డబ్బు వెళ్లిన నంబర్‌ను ట్రేస్ చేసి, అది హైదరాబాద్‌లోని మైలర్ దేవ్‌పల్లి పరిధికి చెందినదిగా గుర్తించారు. అక్కడి క్రైమ్ స్టాఫ్ కానిస్టేబుల్ అతిక్ సహకారంతో డబ్బును రికవరీ చేసి బాధితుడికి అందజేశారు. పోయిందనుకున్న కష్టార్జితం తిరిగి రావడంతో ధర్మతేజ రాజోలి పోలీసులకు కృతజ్ఞతలు తెలిపాడు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్లు ప్రహ్లాద్ రెడ్డి, కృష్ణ పాల్గొన్నారు.

# ప్రభుత్వం విద్యార్థుల విధానంలో మార్పులు తీసుకురావాలి : సి.పి.ఎం



**అమరచింత, జూలై 4 (జనంసాక్షి):** మండల పరిధిలోని ధర్మపూర్ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సర్వే చేయడం జరిగింది.ఈ సందర్భంగా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బి.వెంకటేష్ మాట్లాడుతూ స్కూల్ మొత్తం ఫస్ట్ నుండి 5వ తరగతి వరకు విద్యార్థుల మొత్తం 80 పైచిలుకు విద్యార్థులు చదువుకుంటున్నారు అందులో రెండు టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. స్కూల్ కు అదనంగా రూమ్స్ లేక బయట కూర్చుని చదువుకుంటున్నారు ఐదవ తరగతి నుండి ఏడవ తరగతి వరకు క్లాసులు పెంచాలని కోరారు ప్రభుత్వ స్కూల్స్ బలోపేతం చేయాలని కోరారు గ్రామంలో తల్లిదండ్రులతోనూ చర్చించి ప్రభుత్వ స్కూల్స్ కు తమ పిల్లలను పంపాలని గ్రామీణ ప్రాంతంలో చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈస్కూలుకు కాంపౌండ్ వాల్ లేక విద్యార్థులు చౌరస్తాలో కూర్చుని చదువుకున్నట్లు ఉన్నది ఈ ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ స్కూల్స్ అధికారులు సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చంటి అరవిందు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో పతకాలు సాధించాలి : రమణ



**నారాయణపేట జూలై 4(జనంసాక్షి):** అథ్లెటిక్స్ పోటీలో రాణించి రాష్ట్ర స్థాయిలో పతకాలు. సాధించాలని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి రమణ అన్నారు. శనివారం నారాయణ పేట మినీ స్టేడియంలో నిర్వహించిన జిల్లాస్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్షిప్ అండర్ 8,10,12,14, మిడిల్ అండ్ లాంగ్ డిస్టెన్స్ మీట్ అండర్ 16,18, 20, మెన్ అండ్ ఉమెన్ పరుగు పోటీలను జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రెటరీ రమణ జెండా ఊపి పరుగు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో పథకాలు సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ఎంపికైన విద్యార్థులు ఈ నెల 12 మరియు 18 తేదీలలో హైదరాబాద్, మెదక్ లో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు .ఈ కార్యక్రమంలో ఖేలో ఇండియా అథ్లెటిక్స్ కోచ్ హారిక దేవి , ఈనాడు లక్ష్య కోచ్ జగదీష్ , పీడీ బీరప్ప , గణేష్ , అక్తర్ పాషా , మహేష్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసాకు కొత్తవారు దరఖాస్తు చేసుకోవాలి



**కేటీదొడ్డి, జులై 04(జనంసాక్షి):** కొత్తగా పట్టాదారు పుస్తకాలు పొందిన రైతులు రైతు భరోసా పథకం కోసం దరఖాస్తు చేసుకోవాలని కేటిదొడ్డి మండల వ్యవసాయ శాఖ అధికారి రాజవర్దన్ రెడ్డి సూచించారు. శనివారం కేటిదొడ్డి మండలం కుచినెర్ల, ఉమిత్యాల మండలంలో రైతుల నుంచి రైతు భరోసా దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 15వ తేదీ వరకు కొత్తగా పట్టాదారు పాసు పుస్తకాలు పొందిన వారు మాత్రమే ఇందుకు అర్హులని పేర్కొన్నారు. అర్హులైన రైతులు తమ పరిధిలోని వ్యవ సాయ విస్తరణ అధికారి లేదా మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో దరఖాస్తులను సమర్పించాలని వివరించారు. దరఖాస్తుతో పా టు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్‌కార్డు, బ్యాంకు పాస్‌బుక్ మొదటి పేజీ జిరాక్స్ కాపీలను రైతు భరోసా దరఖాస్తు ఫారం జత చేయాలని సూచించారు. దరఖాస్తు చేసుకునేందుకు జూలై 5వ తేదీ చివరి గడువని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈ ఏఈఓ లు కిరణ్ కుమార్, దీపక్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విశ్వేశ్వరయ్య స్కూల్ కమిటీ వైస్ చైర్మన్ గా రామాపురం తిమ్మారెడ్డి



**గద్వాల నడిగడ్డ,జులై 4(జనంసాక్షి);** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని విశ్వేశ్వరయ్య స్కూల్ కమిటీ వైస్ చైర్మన్‌గా రామాపురం తిమ్మారెడ్డిని ఎన్నుకోవడం జరిగింది. శనివారము స్కూల్లో చైర్మన్ గా సాయి బాబా,వైస్ చైర్మన్ తో పాటు , కొత్త బాడీ కూడా ఎన్నుకోవడం జరిగిందనీ రామాపురం కిరణ్ తెలిపారు. అనంతరం చైర్మన్ ,వైస్ చైర్మన్ తో పాటు స్కూల్ కమిటీ సభ్యులకు మర్యాదపూర్వకంగా కలిసి వారికి శాలువాలను కప్పి అభినందనలు తెలపడం జరిగిందనీ కిరణ్ తెలిపారు.

# ఘనంగా బీఆర్ఎస్ నేత జన్మదిన వేడుకలు



**వెల్దండ, జూలై 04 (జనంసాక్షి):** వెల్దండ మండల కేంద్రంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు, సింగిల్ విండో డైరెక్టర్ ఇస్లావత్ నాగులు నాయక్ జన్మదిన వేడుకలు రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, టిఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పుట్ట రాంరెడ్డిల ఆధ్వర్యంలో శనివారం మండల పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి, బాణ సంచాలు కాల్చి ఘనంగా జరుపుకున్నారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు శాలువాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ జన్మదిన వేడుకలో మాజీ ఎంపీపి అనిల్ కుమార్, మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్య గౌడ్, నాయకులు జోగయ్య, మొక్తాల శేఖర్, సర్పంచులు బచ్చాలకూర శ్రీనివాస్, తగుళ్ళ కొండల్ యాదవ్, యువ నాయకులు గండికోట రాజు, ఉప సర్పంచ్ల సంఘం మండలం అధ్యక్షుడు రాజునాయక్, గోరటి దశరథం, పురుగుల లాలయ్య, జంగిలి రవి,మంగళగిరి సత్యం, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రల్ యూనివర్సిటీ డిగ్రీ ఫలితాల్లో రెండవ ర్యాంక్ సాధించిన మేకల రాకేష్‌కు ఘన సన్మానం



**వీపనగండ్ల, జులై 5 (జనంసాక్షి):** వీపనగండ్ల మండలం గోవర్ధనగిరి గ్రామానికి చెందిన మేకల రాకేష్ ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురంలో ఉన్న సెంట్రల్ యూనివర్సిటీలో రిటైల్ మేనేజ్‌మెంట్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ద్వితీయ ర్యాంక్ సాధించి, భారత రాష్ట్రపతి చేతుల మీదుగా డిగ్రీ పట్టా అందుకున్నారు. గోవర్ధనగిరి గ్రామానికి మేకల రాకేష్‌ను కు స్వగ్రామంలో పార్టీలకు అతీతంగా గ్రామ పెద్దలు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మేకల రాకేష్‌ను శాలువాతో సన్మానించి, జ్ఞాపిక అందజేసి అభినందనలు తెలియజేశారు.ఉన్నత విద్యలో విశిష్ట ప్రతిభ కనబరిచి గ్రామానికి,తల్లిదండ్రులకు గర్వకారణమని అన్నారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ తెనుగోళ్ళ తాలుకా కమిటీ అధ్యక్షులు గడ్డికోపుల శివప్రసాద్, ఉపాధ్యక్షులు తెలుగు మధు, కొమ్ముల ఆంజనేయుడు,కార్యదర్శి పెబ్బేటి రేణయ్య, ప్రధాన కార్యదర్శి బొలమోని దర్గేష్,సహాయ కార్యదర్శి తాళ్ళ మురళి మోహన్,చిన్నంబావి మండల అధ్యక్షులు కంచి కర్ణాకర్, గోవర్ధనగిరి గ్రామ సొసైటీ కార్యదర్శి గుంటి మహేశ్వర్, డైరెక్టర్లు బొలమోని పెంటయ్య, మేకల ఆంజనేయులు,కొలగారి పడిగన్న, రమణమోని ఊషన్న, వార్డు సభ్యులు బొలమోని వెంకటస్వామి,సొసైటీ మాజీ కార్యదర్శి సింగనమోని భగవంతు తదితరులు పాల్గొన్నారు.

# రహదారికి మోక్షం.. తగ్గనున్న దూరం

**పాపన్నపేట, జులై 4 (జనంసాక్షి):** ఎన్నాళ్ళ నుండో వేచి చూసినా వారధి దారికి ఆ శాఖ నుండి మోక్షం లభించింది. వెంకంపల్లి కామారెడ్డి జిల్లా,రామతీర్థం మెదక్ జిల్లా ను కలిపే సరిహద్దు మంజీరా నది వంతెన సుమారు 18 కోట్లతో 2017 నుండి ఐదు సంవత్సరాలు నిర్మాణ పనులు పూర్తి చేశారు. కాగా వారధి కీ అనుసంధాన రోడ్డు 2.94 కిలో మీటర్ల పనులకు రూ. 22.50 కోట్లు మంజూరయ్యాయి. ఆర్ అండ్ బి శాఖ నిధుల విడుదలకు జీవో జారీ చేసింది. వాహన దారులకు సుమారు 40 కిలో మీటర్ల దూర భారం తగ్గనుంది.

# తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య

**- జిల్లా ఆధునిక కలెక్టర్ నగేష్**



**మెదక్ బ్యూరో చీఫ్, జులై 4 (జనంసాక్షి):** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. తొలి సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య 81వ వర్ధంతి సందర్భంగా శనివారం మెదక్ సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్ దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు సమర్పించి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత దొడ్డి కొమురయ్య జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని సమాజాభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు.ప్రభుత్వం నుంచి బడుగు బలహీన వర్గాలకు అన్ని విధాలా సహాయసహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ అంబదాస్ రాజేశ్వర్, డిపిఓ యాదయ్య,గిరిజన సంక్షేమ అధికారి నీలిమ డీఈఓ రాజు బీసీ సంక్షేమ అధికారులు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# మైనార్టీ విద్యార్థుల ప్రీ మ్యాట్రిక్ స్కాలర్షిప్ దరఖాస్తు ఆహ్వానం

**- జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి అక్బర్ పాషా**



**గద్వాల నడిగడ్డ,జులై 4(జనంసాక్షి);** మైనారిటీ విద్యార్థుల ప్రీ-మ్యాట్రిక్ స్కాలర్‌షిప్‌లకు 2026--27 విద్యా సంవత్సరానికి 9వ తరగతి , 10వ తరగతి చదువుతున్న విద్యార్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి అధికారి అక్బర్ పాషా ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో 9వ తరగతి, 10వ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులు ఎన్ఎస్‌పీ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎన్ఎస్పి ఓటిఆర్ ఆప్ ను గూగుల్ పే స్టోర్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవాలనీ,ఆధార్ నంబర్ ద్వారా ఫేస్ ఐడి ఉపయోగించి 14 అంకెల ఓటీఆర్ నంబర్ పొందాలనీ,ఓటీఆర్ నంబర్‌తో ఇ పాస్ వెబ్‌సైట్‌లో ఫ్రెష్ , రెన్యూవల్ దరఖాస్తును సమర్పించాలనీ,దరఖాస్తు అనంతరం బయోమెట్రిక్ ధృవీకరణ పూర్తి చేయాలనీ,దరఖాస్తులను ఇ పాస్ పోర్టల్‌లో లాగిన్ అయి పరిశీలించి వెరిఫికేషన్, సెక్యూరిటీ పూర్తి చేయాలనీ,ప్రభుత్వ బీసీ , ఇ బి సి విద్యార్థుల దరఖాస్తులను జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారికి పంపించాలనీ,దరఖాస్తు చేసుకొనుటకు విద్యార్థిని విద్యార్థులకు సంబంధించిన పాస్‌పోర్ట్ సైజు ఫోటో, ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్‌బుక్, కుల ధృవీకరణ పత్రం, స్టడీ సర్టిఫికేట్, విద్యార్థుల కుటుంబ వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతానికి చెందినవారికి రూ. 1.50 లక్షల లోపు, పట్టణ ప్రాంతానికి చెందినవారికి రూ. 2 లక్షల లోపు ఆదాయ ధృవీకరణ పత్రం సమర్పించాలి. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న అనంతరం హార్డ్ కాపీ ధృవీకరణ పత్రాలను జతపరచి కలెక్టరేట్‌లోని బీసీ సంక్షేమ శాఖ, జోగులాంబ గద్వాల జిల్లా కార్యాలయం లేదా ఏదైనా బీసీ వసతిగృహ సంరక్షకులకు నేరుగా అందజేయవలసిందిగా కోరారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న అర్హులైన విద్యార్థులకు ఎలిజిబిలిటీ మరియు మెరిట్ ఆధారంగా ప్రతి విద్యార్థికి సంవత్సరానికి రూ.4,000/- చొప్పున స్కాలర్‌షిప్ మంజూరు చేయబడుతుందని ఆయన పేర్కొన్నారు.

# విద్యార్థి మృతితో విషాదం..అంత్యక్రియలకు ఉపాధ్యాయులు ఆర్థికసహాయం



**గండీడ్, జులై 04 (జనంసాక్షి):** తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థి అనారోగ్యంతో మృతి చెందినఘటన,గండేడ్ మండలం లోని, చిన్నవార్వల్ గ్రామంలో చోటుచేసుకుంది.వివరాలలోకి వెళితే..గండేడ్ మండల్ చిన్నవార్వల్ గ్రామానికి చెందిన, దొబ్బిలి శిరీష(15) చిన్నవార్వల్ హైస్కూల్లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి,గత నాలుగు రోజుల పాటు చికిత్స పొందుతూ, శనివారం నాడు మృతి చెందింది,విషయం తెలుసుకున్న పాఠశాల ఉపాధ్యాయులు,మానవత్వం చాటుకుని విద్యార్థి అంత్యక్రియలకు రూ 4వేలు, ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, దాసరి రాములు,ప్రధాన ఉపాధ్యాయురాలు అరుణాదేవి, ఉపాధ్యాయులు బోరు కృష్ణయ్య, మల్లేష్, వెంకటయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి బ్యూరో జులై 4 (జనంసాక్షి):** తెలంగాణ సాయుధ పోరాటానికి స్ఫూర్తిగా నిలిచిన దొడ్డి కొమురయ్య జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి కొనియాడారు.శనివారం ఐడీఓసీ కార్యాలయ ఆవరణలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్ తో కలిసి హాజరై దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, దొడ్డి కొమురయ్య తెలంగాణ రైతాంగ పోరాటానికి స్ఫూర్తిగా నిలిచారని అన్నారు. సామాజిక న్యాయం, ప్రజల హక్కుల కోసం ఆయన చేసిన త్యాగం చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలు, పోరాట స్ఫూర్తిని నేటి తరానికి తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి ముజాహిద్, సిపిఓ హరికృష్ణ, డి ఐ ఈ ఓ నరేంద్ర, డిడబ్ల్యు ఓ సుధారాణి, ఇతర జిల్లా అధికారులు, సిబ్బంది, ప్రజా సంఘాల నేతలు, కుల సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు..

# ప్రభుత్వ జూనియర్ కళాశాలకు నూతన భవనం నిర్మించాలి

**- పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు వెంకటేష్**




**నారాయణపేట, జూలై 4(జనంసాక్షి):** జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల పడగొట్టి నూతనంగా నిర్మించాలని పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్లో ఏవో అనిల్ కుమార్ కు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు వెంకటేష్ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో విద్యాసంస్థలు ప్రారంభమై నెల గడుస్తూ ఉన్న ఇప్పటికీ నారాయణపేట జిల్లా కేంద్రంలో ఉన్న గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో కనీసం టాయిలెట్స్ లేని పరిస్థితి ఉంది.విద్యార్థులు టాయిలెట్స్ కోసం పోవాలంటే బస్టాండ్ దగ్గరకి పరిగెత్తే పరిస్థితి ఉందన్ని.అంతేకాకుండ ఆ కాలేజ్ బెంచులు, ఫ్యాన్సు సౌకర్యం కూడా లేదు అలాగే వర్షాకాలం వచ్చినప్పుడు అది పూర్తిగా అక్కడక్కడా పెచ్చులు ఊడిపడి వర్షపు చినుకులు క్లాస్ రూంలో కురిసే పరిస్థితికి చేరుకుందనీ. దీనిపైన అనేకసార్లు ఇంతకుముందు ఉన్న కలెక్టర్లకు సూచన చేసిన కూడా పట్టించుకోవడం లేదనీ అన్నారు. ఈ విషయన్ని స్థానిక ఎమ్మెల్యే అయినా పర్ణిక రెడ్డి గారి దృష్టికి తీసుకొచ్చిన కారణాలు చెప్పగలిగింది తప్ప ఆ సమస్యను పరిష్కారం చేయలేదనీ. అందువలన ఆ కాలేజీ పూర్తిగా అధ్వానంగా మారింది.దీని కారణంగా విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరడానికి భయపడే స్థితికి చేరిందనీ అన్నారు.అంతేకాకుండా ఆ కాలేజీలో కనీస వసతులను ఏర్పాటు చేసే విషయంలో అధికారులు విఫలమయ్యారన్ని దాన్ని పూర్తిగా గాలికి వదిలేశారని అన్నారు. కాబట్టి వెంటనే ఆ కళాశాల భవనాన్ని పడగొట్టి నూతనంగా కట్టించాలని అన్నారు.ఒకవేళ లేని పక్షం పి డి ఎస్ యు ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి కలెక్టరేట్ ముట్టడికి కూడా వెనకాడబోమని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి మహేష్,జిల్లా నాయకులు పరశురామ్, నాయకులు విగ్నేష్, గౌతమి, ప్రవీణ, నవ్య, జగన్, తో పాటు దాస్ పాల్గొన్నారు.

# విశ్వసనీయతకు పట్టం కట్టిన మంత్రి వాకిటి శ్రీహరి

**- మూడోసారి టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా అల్కూరి రవికుమార్‌కు అవకాశం**
**- మంత్రి వాకిటి శ్రీహరికి ధన్యవాదాలు తెలిపిన రవికుమార్**



**మక్తల్, జూలై 04 (జనంసాక్షి):** సంవత్సరాల తరబడి పార్టీని నమ్ముకుని నిబద్ధతతో విశ్వసనీయతతో సేవ చేసి, ఎదురుచూసిన వారికి కాంగ్రెస్ పార్టీ ధోక్కా చేయబోదని, అలాంటి వారికే పట్టం కడతారని మరోసారి వ్యక్తం అయింది. దశాబ్దాల తరబడి అధికారంలో లేకున్నా కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ, మంత్రి వాకిటి శ్రీహరి కి చేదోడు వాదోడుగా నిలిచిన అలుకూరి రవికుమార్ వరుసగా మూడోసారి టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎంపికై సత్తా చాటాడు. ఈ సందర్భంగా తనకు మూడోసారి అవకాశం ఇచ్చిన మంత్రి వాకిటి శ్రీహరికి రుణపడి ఉంటాను అని ధన్యవాదాలు తెలిపారు. 2014 నుంచి ఉత్తంకుమార్ రెడ్డి, రేవంత్ రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్ ఇలా ముగ్గురు పిసిసి అధ్యక్షులు హయాంలో.. మక్తల్ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పని చేసే అవకాశం తనకు ఇచ్చారని, ఈ సందర్భంగా ఆ ముగ్గురు పిసిసి అధ్యక్షులతో పాటు, తనకు ఈ హోదా దక్కడం లో కీలక పాత్ర పోషించిన ప్రస్తుత మంత్రి వాకిటి శ్రీహరి కి జీవితాంతం రుణపడి ఉంటానని రవి కుమార్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం, రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడమే ధ్యేయంగా పార్టీ కోసం అనునిత్యం కృషి చేస్తానని, వరుసగా మూడోసారి తనకు అవకాశం రావడంలో సహకరించిన ప్రతి ఒక్కరుకు ధన్యవాదాలు తెలిపారు. టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా విజయవంతం కావడానికి సహకరించిన టౌన్ కాంగ్రెస్ కీలక నాయకులు, కార్యకర్తలు, ప్రతి ఒక్కరికి చేతులు జోడించి నమ స్కరించారు. రాబోయే రోజుల్లో సైతం ఇదే సహకారాన్ని అందిస్తూ, మక్తల్ టౌన్‌లో కాంగ్రెస్ ను తిరుగులేని పార్టీగా, ఎదురులేని శక్తిగా తయారు కావడంలో మరింతగా సహకరించాలని కోరారు.

# తెలంగాణ సాయుధ పోరాట వీరుడు దొడ్డి కొమురయ్య

**- అదనపు కలెక్టర్ శ్రీను**



**నారాయణపేట, జూలై 4(జనంసాక్షి):** నిజాం నిరంకుశ పాలనలో ప్రజల సంక్షేమం, భూమి, భుక్తి, విముక్తి కోసం తెలంగాణ సాయుధ ఉద్యమంలో దొడ్డి కొమురయ్య అలుపెరుగని పోరాటం చేశారని అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన దొడ్డి కొమురయ్య వర్ధంతి సభకు హాజరై దొడ్డి కొమురయ్య చిత్రపటం వద్ద జ్యోతిని వెలిగించి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగ అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనలో అణిచివేతకు గురవుతున్న ప్రజల ఆత్మగౌరవం, భూమి, భుక్తి, విముక్తి కోసం తెలంగాణ సాయుధ పోరాటం ఉద్యమంలో దొడ్డి కొమురయ్య వీరోచిత పోరాటం చేశారని అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న పరిస్థితులపై చైతన్యపరిచి ఉద్యమాన్ని మరింత బలోపేతం చేశారని తెలిపారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం దొడ్డి కొమురయ్య చేసిన పోరాటం యువతకు మార్గదర్శకమని తెలిపారు. దేశ స్వాతంత్రం, ప్రజల సంక్షేమం కోసం వీరోచితంగా పోరాడి, ప్రాణ త్యాగాలు చేసిన మహనీయుల చరిత్రను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ రాజేందర్ గౌడ్,ఎస్ . సి.కార్పొరేషన్ ఈ.డి.అబ్దుల్ ఖలీల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణ ఎంపీడీఓ విజయలక్ష్మి ఘనంగా వీడ్కోలు



**కృష్ణ, జూలై 4 (జనంసాక్షి):** కృష్ణ మండల ఎంపీడీఓ విజయలక్ష్మి బదిలీ అయ్యారు.శనివారం కార్యాలయ సిబ్బంది ఆత్మీయ వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ విజయ లక్ష్మి ను శాలువాలు,పూల దండలతో ఘనంగా సన్మానించారు .మండల అభివృద్ధికి విజయ లక్ష్మీ చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణ మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా విజప్పగౌడ్



**కృష్ణ జూలై 4 (జనంసాక్షి):** కృష్ణ మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా చేగుంట విజప్ప గౌడ మాలిపటేల్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీని పటిష్టం చేస్తానని అన్నారు.తనను మండల పార్టీ అధ్యక్షుడుగా నియమించడానికి సహకరించిన, పిసిసి జిల్లా అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ రెడ్డి, మంత్రి శ్రీహరికి కృతజ్ఞతలు తెలిపారు.

# మక్తల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా శ్రీనివాస్ గౌడ్



**మక్తల్, జూలై 04 (జనంసాక్షి):** మక్తల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా మండల పరిధిలోని గుడిగండ్ల గ్రామ సర్పంచ్ కె. శ్రీనివాస్ గౌడ్ నియమితులయ్యారు. మక్తల్ నియోజకవర్గ పరిధిలోని మక్తల్, మాగనూర్, కృష్ణ, నర్వ, ఊట్కూర్ మండలాలతో పాటు మక్తల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులను పార్టీ అధిష్ఠానం ప్రకటించింది. మక్తల్ పట్టణ అధ్యక్షుడిగా బోయ రవికుమార్ కు మరోసారి అవకాశం కల్పించారు. నర్వ మండల అధ్యక్షుడిగా బీసం చెన్నయ్య సాగర్ ను మరోసారి కొనసాగిస్తూ అవకాశం కల్పించారు. మక్తల్ మండల అధ్యక్షుడిగా శ్రీనివాస్ గౌడ్ ను నియమించారు. మక్తల్ మండల అధ్యక్షుడిగా ఎన్నికైన శ్రీనివాస్ గౌడ్ ప్రస్తుతం గుడిగండ్ల గ్రామ సర్పంచ్ గా కొనసాగుతుండగా గతంలో ఎంపీటీసీ సభ్యుడిగా పని చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర పశుసంవర్ధక క్రీడల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి ఆదేశాల మేరకు మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం తనవంతు కృషి చేస్తానని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించేందుకు పాటుపడతానని చెప్పారు. తన నియామకానికి సహకరించిన మంత్రి వాకిటి శ్రీహరి, స్థానిక నాయకులకు శ్రీనివాస్ గౌడ్ మరోసారి కృతజ్ఞతలు తెలిపారు.

# దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**- తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం**




**ఉప్పునుంతల, (జనంసాక్షి):** విద్యారంగం, ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (TPUS) రాష్ట్ర శాఖ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన దశలవారీ ఉద్యమంలో భాగంగా శనివారం ఉప్పునుంతల మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించి తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. రాష్ట్ర శాఖ ప్రకటించిన ఉద్యమ కార్యాచరణలో భాగంగా ఈ నెల 4వ తేదీన మండల స్థాయిలో ఆందోళనలు, 14వ తేదీన జిల్లా స్థాయిలో ధర్నాలు, 24వ తేదీన రాష్ట్ర స్థాయిలో ధర్నా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు సంఘం నాయకులు తెలిపారు.

**వారి ప్రధాన డిమాండ్లు ఇవి:**

- జూలై-2026 నాటికి పీఆర్సీ గడువు ముగిసి మూడు సంవత్సరాలు పూర్తయినందున తక్షణమే పీఆర్సీ నివేదికను తెప్పించి కొత్త పీఆర్సీని అమలు చేయాలి.
- పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలను వెంటనే విడుదల చేయాలి.
- ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలి.
- అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి.
- జీవో నెం. 190ను అమలు చేయాలి.
- కేజీబీవీ, ఎస్ఎస్ఏ ఉద్యోగులు, గురుకులాలు, ఆశ్రమ పాఠశాలల ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి.
- ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పించాలి.
- సీపీఎస్ ఉద్యోగులకు సంబంధించిన డీఏ ఏరియర్స్ ఇన్‌స్టాల్‌మెంట్‌లను విడుదల చేయాలి.

ఈ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ తహశీల్దార్ ద్వారా వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు జగదీశ్వర్, ప్రభాకర్ రెడ్డి, మల్లారెడ్డి, మండల అధ్యక్షుడు రాజేష్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, నాయకులు అశోక్, నర్మద, బుచ్చయ్య పాల్గొన్నారు.

# నిరుపయోగంగా ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు మోక్షం

**- పరిశీలించిన హౌసింగ్ పీడీ చలపతిరావు**



**పుల్కల్, జూలై 4(జనంసాక్షి):** సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండల కేంద్రం లో నిర్మాణం పూర్తయినా నిరుపయోగంగా ఉన్న 48 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను హౌసింగ్ పీడీ చలపతిరావు శనివారం పరిశీలించారు.గత మూడే ళ్లుగా ఎదురు చూస్తున్న లబ్ధిదారులకు దీంతో మోక్షం లభించనుంది.ఇళ్ల పరిస్థితి, మౌలిక సదుపాయాలు,పెండింగ్ పనుల అంచనా నివేదికను పరిశీలించి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లను అందజేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ జులై చివరి నాటికి పెండింగ్లో ఉన్న పనులన్నీ పూర్తి చేసి ఆగస్టు 15 వరకు 48 మంది లబ్ధిదారులను గృహప్రవేశాలు చేయిస్తామన్నారు.దీంతో చాలాకాలంగా ఖాళీగా ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు త్వరలోనే లబ్ధిదారులకు అందు బాటులోకి వచ్చే అవకాశం కనిపిస్తోంది. కార్యక్రమంలో పీడీ వెంట హౌసింగ్ ఏఈ శ్రీదేవి,నాయకులు బోయిని శ్రీనివాస్,వార్డు సభ్యులు మన్నె రామన్న,మంగలి రమేష్,శ్రీశైలం తదితరులు ఉన్నారు.

# రంగంపేట నవజీవన్ పాఠశాలలో దండు తనీష్‌కు ఘన సంతాప సభ



**కొల్చారం, జూలై 4(జనంసాక్షి):** కొల్చారం మండలం రంగంపేట లోని నవజీవన్ పాఠశాలలో విద్యార్థి దండు తనీష్ అకాల మరణం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ శనివారం సంతాప సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యా యులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొని తనీష్ చిత్రపటానికి నివాళు లర్పించారు. అనంతరం రెండు నిమిషాల మౌనం పాటించి, దివంగత తనీష్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. తనీష్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని ఆ భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ, తనీష్ చిరునవ్వు, అమాయకత్వం, పాఠశాలలో అతని జ్ఞాపకాలు ఎప్పటికీ మరువలేనివని పేర్కొన్నారు. ఈ సంతాప సభలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ భావోద్వేగానికి లోనై, తనీష్‌కు కన్నీటి నివాళి అర్పించారు.

## గ్రంథాలయ చైర్మన్ దరిపల్లికి సన్మానం



**చేర్యాల, జూలై 04 (జనంసాక్షి):** సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ దారిపల్లి చంద్రం చేర్యాల గ్రంథాలయాన్ని శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా చైర్మన్ ను స్థానిక 7 వార్డు కౌన్సిలర్ పోతుగంటి ప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. గ్రంథాలయ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బింగి శ్రీనివాస్, సిబ్బంది కనకలక్ష్మి, హరి ప్రసాద్, అనిల్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ సహకార వారోత్సవాలు



**శివ్వంపేట, జూలై 4 (జనంసాక్షి):** మండల కేంద్రమైన శివ్వంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో శనివారం అంతర్జాతీయ సహకార వారోత్సవాల కార్యక్రమం ఘనంగా ప్రారంభమైనది. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి పిఎసిఎస్ చైర్మన్ వెంకటరామి రెడ్డి, జిల్లా అధికారి యాకూబ్ అలీ, డిసిసి బ్యాంక్ మేనేజర్ అభినవ్, అగ్రికల్చర్ అధికారి డాక్టర్ సతీష్ కుమార్ లు మాట్లాడుతూ రైతులకు ఎఫ్ పిఒ ద్వారా లభించే సదుపాయాలను వివరించడం జరిగింది రైతులకు ఎంతో సహకారం అందిస్తున్నటువంటి సహకార సంఘాల ద్వారా రైతులు లబ్ధి పొందుతున్నారన్నారు. అగ్రికల్చర్ నాణ్యమైన విత్తనాలతో మాత్రమే పంటలు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, డైరెక్టర్లు యాదాగౌడ్, పెంటాగౌడ్, వి. భిక్షపతి రెడ్డి, అంజిరెడ్డి, బలవంత్ రెడ్డి సర్పంచులు బుర్ర మురళి, నాయకులు నవీన్ గుప్తా భిక్షపతి గౌడ్ కిష్టయ్య సత్యాగౌడ్ సీఈవో మధు పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

## ఆకునూరులో నర్సరీని పరిశీలించిన ఏపీడి రాం ప్రసాద్



**చేర్యాల, జూలై 04 (జనంసాక్షి):** మండలంలోని ఆకునూరు గ్రామంలో నర్సరీని ఇటీవల ఏపీడిగా పదోన్నతి పొందిన రాంప్రసాద్ శనివారం సందర్శించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో వారిని స్థానిక సర్పంచ్ కొమ్మురవి పంచాయతీ కార్యదర్శి మొహ్మద్ కరీమోద్దీన్, ఉప సర్పంచ్ కదారి పల్లవి భాస్కర్, పాలకవర్గం కలిసి శాలువాతో సన్మానించి హార్ధిక శుభాకాంక్షలు తెలిపారు.

## తడి పొడి చెత్త గురించి అవగాహన కార్యక్రమం



**చిన్న శంకరంపేట జూలై 4 (జనంసాక్షి):** మండలంలోని కామారం తండాలో జిల్లా కలెక్టర్ గారి ఆదేశాలనుసారంగా గ్రామంలో తడి పొడి చెత్త ప్రత్యేక శానిటరీ చెత్త పై లిసర్పంచ్ హలావత్ మోహన్ నాయక్‌లి ఆధ్వర్యంలో వారి పాలకవర్గంతో కలిసి అవగాహన కార్యక్రమంతో పాటు డోర్ స్టిక్కర్లను రిలీజ్ చేయడం జరిగింది. సర్పంచ్ మాట్లాడుతూ ప్రతిరోజు నాలుగు రకాల చెత్తను వేరువేరుగా చేయాలని గ్రామ ప్రజలకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ పద్మ, ఉప సర్పంచ్ విజయ, వార్డ్ మెంబర్లు, జూ మోహన్, చందర్, సుభాష్, సోనియా, సుశీల, శాంతి, గ్రామస్తులు గోపాల్, నరేష్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్క ఓటు నష్టపోకుండా చూడాలి

**- ఎస్ ఐ ఆర్ కాంగ్రెస్ కన్వీనర్ కేదార్నాథ్ పాటిల్**

**రాయికోడు, జూలై4, (జనంసాక్షి):** అర్హత కలిగిన ప్రతి ఒక్కరి ఓటు నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత బి ఎల్ ఏ ల పై ఉందని ఎస్ ఐ ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కేదార్నాథ్ పాటిల్ సూచించారు.శనివారం మండల పరిధిలోని పిప్పడుపల్లి, మందాపూర్, కర్చల్, ఇందూరు, హస్నాబాద్, కోడూరు, గ్రామాలలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు బాలాజీ నరసింహులు తో కలిసి సమగ్ర ఓటర్ సర్వేపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కేదార్నాథ్ పాటిల్ మాట్లాడుతూ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాలతో మండలంలోని ప్రతి గ్రామానికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలు నింపే విధానంపై ఓటర్లకు అవగాహన కల్పిస్తున్నామని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బసవరాజ్ పాటిల్, పార్టీ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏ ప్రభాకర్, సర్పంచులు అశ్విని సంగమేశ్వర పాటిల్, ఊర్మిళ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహంకాళి, బక్కప్ప, బస్సులింగ్, సుభాష్, ఆర్ రాజు కురుమ, దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతికతను సద్వినియోగం చేసుకుంటూ సమర్ధవంతమైన పోలీసింగ్ అందించాలి

**- వీడియో కాన్ఫరెన్స్‌లో డీజీపీ సి.వి. ఆనంద్**

**మెదక్ బ్యూరో చీఫ్, జూలై 4 (జనంసాక్షి):** సాంకేతికతను సద్వినియోగం చేసుకుంటూ సమర్థవంతమైన పోలీసింగ్ అందించాలని రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్ సూచించారు . తెలంగాణ రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్ రాష్ట్రంలోని పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు కీలక అంశాలపై సమీక్ష చేపట్టారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు మెదక్ జిల్లా పోలీసు కార్యాలయం నుంచి జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేసుల దర్యాప్తు పురోగతి, కేసుల వివరాల ఆన్‌లైన్ నమోదు, సీసీటీవీ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ నిర్వహణ, ఈ-సాక్ష్య పోర్టల్ వినియోగం, ఇంటి వద్ద నుంచే కేసుల నమోదు, డయల్-100 కాల్స్‌పై పోలీసుల స్పందన, ప్రజలకు అందిస్తున్న పోలీసు సేవలు, కేసుల్లో నేరస్తులకు శిక్షలు పడేలా తీసుకోవాల్సిన చర్యలు, కోర్టు అధికారులతో సమన్వయం, పోలీసు విధుల నిర్వహణ తదితర అంశాలపై విస్తృతంగా సమీక్షించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ, సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ ఆధునిక పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయాలని సూచించారు. కేసుల దర్యాప్తులో ప్రతి పురోగతిని ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, పెండింగ్ కేసులు లేకుండా వేగవంతంగా దర్యాప్తు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ పారదర్శకమైన, వేగవంతమైన పోలీసు సేవలు అందించాలని, డయల్-100కు వచ్చే ప్రతి ఫిర్యాదుపై వెంటనే స్పందించి బాధితులకు భరోసా కల్పించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్



సందర్భంగా జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఈ సంవత్సరం జిల్లాలో ఇప్పటివరకు 14 కేసుల్లో నేరస్థులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా శివంపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన మహిళ హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు విధించబడిన కేసు గురించి డీజీపీ ప్రత్యేకంగా సమీక్షించారు. ఈ కేసులో అప్పటి దర్యాప్తు అధికారి సీఐ శ్రీధర్ మరియు ప్రస్తుత దర్యాప్తు అధికారి వెంకట రాజా గౌడ్లను డీజీపీ వివరాలు అడిగి తెలుసుకున్నారు. హత్య జరిగిన వెంటనే సాక్ష్యాధారాలను శాస్త్రీయంగా సేకరించడం, సాక్షుల వాంగ్మూలాలను పకడ్బందీగా నమోదు చేయడం, కోర్టు విచారణ సమయంలో సాక్షులను సమర్థవంతంగా సిద్ధం చేయడం వల్ల నిందితుడికి జీవిత ఖైదు శిక్ష పడేలా చేయగలిగినట్లు వివరించారు. ఈ కేసును విజయవంతంగా దర్యాప్తు చేసి నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన అప్పటి, ప్రస్తుత దర్యాప్తు అధికారులను డీజీపీ సి.వి. ఆనంద్ అభినందించారు.

# పిల్లల ఆరోగ్య భద్రత మన అందరి కర్తవ్యం

**- అదనపు కలెక్టర్ నగేష్**

**మెదక్ బ్యూరో చీఫ్, జూలై 4 (జనంసాక్షి):**

పిల్లల ఆరోగ్య భద్రత మన అందరి కర్తవ్యం... సంక్షేమ పాఠశాలలో వసతిగృహాలు స్వచ్ఛతకు నిలయాలుగా మారాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. శనివారం అదనపు కలెక్టర్ ఛాంబర్ లో జిల్లాలోని రెసిడెన్షియల్ విద్యాసంస్థలు , సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు కల్పిస్తున్న వసతి, ఆహార భద్రత (ఫుడ్ సేఫ్టీ), పరిశుభ్రత, తాగునీరు, పారిశుద్ధ్యం, ఆరోగ్య పరిరక్షణ అధికారుల తనిఖీలపై తదితర అంశాలపై జిల్లా అదనపు కలెక్టర్ అధ్యక్షతన సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని సంక్షేమ పాఠశాలలు వసతి గృహాల తనిఖీలలో ప్రభుత్వం సూచించిన నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన, పోషక విలువలు కలిగిన ఆహారాన్ని ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం తప్పనిసరిగా అందించాలని సూచించారు. వంటశాలలు, డైనింగ్ హాళ్లు, స్టోర్ రూములు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, వంటకు ఉపయోగించే ఆహార పదార్థాల నాణ్యతను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు సురక్షితమైన తాగునీరు, పరిశుభ్రమైన మరుగుదొడ్లు, హాస్టల్ గదుల్లో తగిన వసతులు కల్పించాలని తెలిపారు. ఫుడ్ సేఫ్టీ



ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తూ ఆహార తయారీ, నిల్వ, పంపిణీ ప్రక్రియల్లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లను ప్రత్యేక అధికారులు క్రమం తప్పకుండా సందర్శించి వసతి, ఆహార నాణ్యత, పరిశుభ్రత, భద్రత అంశాలను పరిశీలించి నివేదికలు సమర్పించాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం, సంక్షేమం విషయంలో అత్యంత ప్రాధాన్యతతో పనిచేయాలని సంబంధిత అధికారులకు జిల్లా అదనపు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా స్థాయి అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, రెసిడెన్షియల్ విద్యాసంస్థల ప్రతినిధులు, సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# అనుమతి లేకుండా ఈత చెట్లు కూల్చరాదు

**- గీత కార్మికుల జీవనాధారాన్ని దెబ్బతీస్తే కఠిన చర్యలు**
**- ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గులాం ముస్తఫా**

**కౌడిపల్లి జూలై 04,(జనంసాక్షి):** అనుమతులు లేకుండా ఈత చెట్లను నరికినా, కూల్చివేసినా చట్టపరమైన చర్యలు తప్పవని నర్సాపూర్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గులాం ముస్తఫా హెచ్చరించారు. మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం రాజీపేట గ్రామంలో అనుమతులు లేకుండా ఈత చెట్లను జేసీబీ సహాయంతో తొలగించిన ఘటనపై ఎక్సైజ్ శాఖ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించింది. గ్రామానికి చెందిన వడ్ల ప్రభుచారి తన పొలం గట్టు వెంబడి ఉన్న ఈత చెట్లను తొలగించడంతో రాజీపేట గౌడ సంఘం సభ్యులు ఎక్సైజ్ శాఖకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు అధికారులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.ఈ సందర్భంగా గులాం ముస్తఫా మాట్లాడుతూ...ఈత చెట్లు గీత కార్మికుల జీవనాధారమని, వాటిని అక్రమంగా తొలగించడం వల్ల వారి ఉపాధికి తీవ్ర నష్టం కలుగుతుందని అన్నారు. జిల్లా అధికారుల ఆదేశాల



మేరకు అనుమతులు లేకుండా ఈత చెట్లను నరికినా, కూల్చివేసినా సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.తెలంగాణ ఎక్సైజ్ చట్టం-1968 నిబంధనలు, ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాల ప్రకారం జిల్లాలో ఎక్కడైనా అనుమతి లేకుండా ఈత చెట్లను తొలగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎక్సైజ్ అధికారి సతీష్ (ట్రైనీ), ఎక్సైజ్ ఎస్సై రాఘవేంద్రరావు, ఎక్సైజ్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# సహకార సంఘం తీరుతో రైతులకు తిప్పలు

- సొసైటీకి యూరియా రాక రైతుల అవస్థలు ....
- సీఈవో, చైర్మన్ మధ్య విభేదాలతో జాయింట్ అకౌంట్ తీయని వైనం ...
- పాలకవర్గానికి చెందిన పలు రిజిస్టర్లు మాయం..
- తనపై వచ్చిన అభియోగం తీరితేనే ముందుకు సాగుతానని చైర్మన్





**కొల్చారం, జూలై 4(జనం సాక్షి):** కొల్చారం మండలం లోని చిన్న ఘనపూర్ ప్రాథ మిక వ్యవసాయ సహకార సంఘం పాలకవర్గం తీరుతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలో అన్ని సొసైటీలకు ఇప్పటికే యూరియా చేరుకోగా చిన్న ఘనపూర్ సొసైటీకి ఒక్క యూరియా బస్తా రాకపోవటం గమనార్హం. విషయం ఏంటా అని ఆరా తీయగా సహకార సంఘం సీఈవో, చైర్మన్ ల జాయింట్ అకౌంట్ లేకపోవడంతో సొసైటీ నిధుల లావాదేవీలు చేయడానికి అవకాశం లేనట్లు తెలిసింది. ఈ విషయమై చైర్మన్, సీఈవో వాదనలు పరస్పర విరోధంగా ఉన్నట్లు తోస్తుంది. కాగా శనివారం సహకార సంఘాన్ని సందర్శించి చైర్మన్ మంద నాగులను వివరణ కోరగా, ఆయన మాట్లాడుతూ గతంలో తనపై సుమారు 8 లక్షల పై చీలుకు నిధులు దుర్వినియోగం చేసినట్లు సీఈవో అభియోగం అన్నారు. వాస్తవానికి తను ఖర్చుపెట్టిన ప్రతి రూపాయి వివరాలు సహకార సంఘానికి చెందిన మినిట్స్ బుక్స్, తీర్మాన ప్రతులు, బిల్స్ బుక్ లలోయూ న్నాయన్నారు. ప్రస్తుతం సదర్ బుక్కులు సహకార సంఘంలో అందుబాటులో లేవన్నారు. ఈ విషయమై సీఓను ప్రశ్నించగా తాను సదరు బుక్కులు డిసిఒకు అందజేసినట్లు తెలిపారు . డిసిఒ కార్యాలయంలో సైతం సదరు బుక్కులు ఉన్న దాఖలాలు కనిపించలేదన్నారు. సీఈఓ, డిసిఒ కలిసి చిన్న ఘనపూర్ సహకార సంఘం లావాదేవీల బుక్కులు వెలికి తీస్తే తాను దుర్వినియోగం చేశానని వచ్చిన అభియోగం తీరుతుంది అన్నారు. లావాదేవీల బుక్కులు వెలికి తీసిన తర్వాత నిజంగా దానిలో లెక్కలు తేలకుండా అవుక తౌకలు జరిగినట్లు నిరూపణ అయితే తాను బాధ్యత వహిస్తానన్నారు. అంతవరకు సహకార సంఘం నుండి ఎలాంటి లావాదేవీలు జరగడానికి తాను ముందుకు రాననని చైర్మన్ మందనాగులు అన్నారు.

## పైడిగుమ్మల్ గ్రామంలో ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ డ్రైవ్ ఘనంగా నిర్వహణ



**కోహీర్ జూలై 4 (జనంసాక్షి):** సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలం పైడిగుమ్మల్ గ్రామంలో ఈరోజు ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ డ్రైవ్ ఘనంగా నిర్వహించబడింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆయిల్ పామ్ విస్తరణ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణాన్ని పెంపొందించేందుకు ఈ మెగా ప్లాంటేషన్ డ్రైవ్ చేపట్టబడింది. రైతుల్లో ఆయిల్ పామ్ సాగుపై అవగాహన కల్పించడం, అధిక విస్తీర్ణంలో ఆయిల్ పామ్ మొక్కల నాటడాన్ని ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా పైడిగుమ్మల్ గ్రామానికి చెందిన రైతు శ్రీ జయసింహారెడ్డి గారి వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్ పామ్ మొక్కలను నాటడం జరిగింది. 2026--27 సంవత్సరానికి సంగారెడ్డి జిల్లాలో 3,000 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేపట్టాలని ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించగా, ఆ లక్ష్య సాధన దిశగా జిల్లాలోని రైతులు ఆయిల్ పామ్ సాగును విస్తరిస్తున్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ రామలింగారెడ్డి , ఆత్మ కమిటీ చైర్మన్, ఆయిల్ పామ్ మొక్కలను నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం తాజాగా ఆయిల్ పామ్, (ఖీఖీది) కొనుగోలు ధరను టన్నుకు రూ.23,700/-కు పెంచినందున, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అధిక విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగు చేపట్టాలని కోరారు. జిల్లాలో ఆయిల్ పామ్ విస్తరణకు ప్రతి రైతు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా ఉద్యాన అధికారి శ్రీ పి. సోమేశ్వరరావు గారు మాట్లాడుతూ, ఆయిల్ పామ్ పంట రైతులకు దీర్ఘకాలికంగా స్థిరమైన మరియు అధిక ఆదాయాన్ని అందించే లాభదాయకమైన పంట అని వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న మొక్కలు, సబ్సిడీలు, సాంకేతిక మార్గదర్శకాలు మరియు ఇతర ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకుని రైతులు ఆయిల్ పామ్ సాగును విస్తరించాలని సూచించారు. ఆయిల్ పామ్ సాగు ద్వారా రైతులకు స్థిరమైన ఆదాయం లభిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి శ్రీమతి సునీత గారు, గోద్రెజ్ ఆగ్రోవెట్ సంస్థ ప్రతినిధులు, ఉద్యాన శాఖ అధికారులు, సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## 354 వాహనాల బహిరంగ వేలంకు నోటిఫికేషన్ విడుదల

- ఆరు నెలల్లో క్లెయిమ్ చేసుకోండి.. లేదంటే బహిరంగ వేలం
- జిల్లా ఎస్పీ పరితోష్



**సంగారెడ్డి బ్యూరో జూలై 4( జనంసాక్షి):** సంగారెడ్డి జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్‌ల పరిధిలో స్వాధీనం చేసుకున్న యాజమాన్యం గుర్తించలేని, వదిలివేయబడిన 354 వాహనాల బహిరంగ వేలం ప్రక్రియకు జిల్లా పోలీసులు నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ వెల్లడించారు. పోలీస్ చట్టం-1861లోని సెక్షన్ 25 ప్రకారం ఈ వాహనాలపై కేసులు నమోదు చేసి, సంబంధిత యజమానులను గుర్తించేందుకు అన్ని విధాలుగా ప్రయత్నాలు చేసినప్పటికీ వివరాలు లభించలేదని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో యాజమాన్యం గుర్తించని 354 వాహనాలు ఉన్నాయని, పోలీస్ చట్టంలోని సెక్షన్ 25, 26, 27 నిబంధనల ప్రకారం వాటిని బహిరంగ వేలం ద్వారా విక్రయించనున్నట్లు పేర్కొన్నారు.

వాహనాల వివరాలను సంగారెడ్డి జిల్లా పోలీస్ అధికారిక సామాజిక మాధ్యమ ఖాతాలు, సంబంధిత పోలీస్ స్టేషన్‌లు, జిల్లా ఎస్పీ కార్యాలయంలో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. వాహనాలపై యాజమాన్య హక్కు ఉన్నవారు లేదా అభ్యంతరాలు ఉన్నవారు నోటిఫికేషన్ విడుదలైన తేదీ నుంచి ఆరు నెలలలోపు సంబంధిత ఆధారాలతో దరఖాస్తు చేసి వాహనాలను క్లెయిమ్ చేసుకోవాలని సూచించారు. నిర్ణీత గడువులో ఎలాంటి క్లెయిమ్‌లు అందని వాహనాల ను నిబంధనల ప్రకారం బహిరంగ వేలం ద్వారా డిస్పోజల్ చేస్తామని అధికారులు స్పష్టం చేశారు. మరిన్ని వివరాల కోసం జిల్లా అదనపు ఎస్పీ కార్యాలయం, ఏఆర్ హెడ్‌క్వార్టర్స్ రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి (సెల్: 8712656743)సూచించారు.

## సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో స్పాట్ అడ్మిషన్స్

- జిల్లా సమన్వయకర్త అనురాధ



**మెదక్ బ్యూరో చీఫ్, జులై 4 (జనంసాక్షి):** మెదక్ జిల్లాలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో వివిధ గ్రూపులలో ఖాళీలను భర్తీ చేయుట కొరకు ఈనెల ఆరవ తేదీ సోమవారం రోజున స్పాట్ అడ్మిషన్స్ తీసుకోవడం జరుగుతుందని జిల్లా సమన్వయకర్త అనురాధ తెలిపారు. జిల్లాలోని వివిధ వర్గాల విద్యార్థులు తమ తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్ ఒ జిరాక్స్ తీసుకొని 9:00 వరకు మెదక్ లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాల (గర్ల్స్)కు రావాలని వచ్చి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

## రీజినల్ శిక్షణ నిర్వాహక పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

**సంగారెడ్డి ప్రతినిధి, జూలై 4(జనంసాక్షి):** హైదరాబాద్‌లోని డాక్టర్ ఎం.సి.ఆర్. మానవ వనరుల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా శిక్షణ కేంద్రంలో రీజినల్ శిక్షణ నిర్వాహక పోస్టును సలహాదారు విధానంలో భర్తీ చేయనున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి పాండు తెలిపారు. ఈ పోస్టుకు ఎంపికైన అభ్యర్థికి నెలకు రూ.30 వేల పారితోషికం చెల్లించనున్నట్లు పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఇటీవల రెవెన్యూ డివిజనల్ అధికారి, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ లేదా ఉప సంచాలక స్థాయి హోదాల్లో పదవీ విరమణ పొంది ఉండాలని తెలిపారు. అలాగే సంగారెడ్డి జిల్లాలో శాశ్వత నివాసం ఏర్పాటు చేసుకుని ఉండటంతో పాటు బోధన, శిక్షణ కార్యక్రమాలపై ఆసక్తి, నిబద్ధత కలిగి ఉండాలని పేర్కొన్నారు. అభ్యర్థులకు మచ్చలేని సేవా చరిత్రతో పాటు కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలని తెలిపారు. అర్హులైన వారు తమ దరఖాస్తులను ఈ నెల 8వ తేదీలోపు కలెక్టరేట్ పరిపాలనాధి కారికి సమర్పించాలని సూచించారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కానుకుంటలో ప్రజాస్వామ్య పద్ధతిలో విద్యార్థి నాయకుల ఎన్నికలు



**గుమ్మడిదల, జూలై 4 (జనంసాక్షి):** విద్యార్థుల్లో ప్రజాస్వామ్య స్ఫూర్తి, నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుత భావాన్ని పెంపొందించేందుకు గుమ్మడిదల మండలం కానుకుంట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెడ్ బాయ్, హెడ్ గర్ల్‌తో పాటు వివిధ కమిటీల ప్రతి నిధుల ఎన్నికలను శుక్రవారం ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించారు. ఈ ఎన్నికల్లో హెడ్ బాయ్‌గా ప్రదీప్ చారి, హెడ్ గర్ల్‌గా నిహారిక ఎన్నికయ్యారు. ఎన్నికల సందర్భంగా విద్యార్థులు ఆధార్ కార్డులను గుర్తింపు పత్రాలుగా చూపించి, క్రమశిక్షణతో క్యూ లైన్‌లో నిలబడి తమ ఓటు హక్కును వినియోగించుకోవడం విశేషంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పెంచలయ్య, ప్రభాకర్ రెడ్డి, శివకుమార్, సుజాత, సువర్చల, చిత్రప్రియ, రజనీకుమారి, విజేత కుమారి, ఈశ్వరి, భబిత, రత్న, సాయి లీల తదితరులు పాల్గొన్నారు. ఎన్నికల అనంతరం విజేతలను అభినందిస్తూ విద్యార్థులకు చాక్లెట్లు పంపిణీ చేశారు.

## పీడీఎస్ బియ్యంలో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

- జిల్లా పౌరసరపరాధికారి నిత్యానంద్



**మెదక్ బ్యూరో చీఫ్, జులై 4 (జనంసాక్షి):**పీడీఎస్ బియ్యాన్ని అక్రమ మార్గంలో తరలించడం, మళ్లించడం ఆవక తవకలకు పాల్పడితే సంబంధీకులపై కఠిన చర్యలు తప్పవని జిల్లా పౌరసరఫరాధికారి నిత్యానంద్ హెచ్చరించారు. అసిస్టెంట్ సివిల్ సప్లై ఆఫీసర్, వారి సిబ్బంది మరియు స్టేట్ టాస్క్ ఫోర్స్ టీమ్-2, హైదరాబాద్ అధికారులతో కలిసి మెదక్ పట్టణంలోని ఎన్. నర్సమ్మ నిర్వహిస్తున్న ఫెయిర్ ప్రైస్ షాప్ నెం. 1784018 లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారని నిత్యానంద్ తెలిపారు తనిఖీలలో షాపులో 12.42 క్వింటాళ్ల సన్న బియ్యం మరియు 61.28 క్వింటాళ్ల దొడ్డు బియ్యం నిల్వలు తక్కువగా ఉన్నట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో సంబంధిత డీలర్‌పై అత్యావశ్యక వస్తువుల చట్టం, 1955 ప్రకారం సెక్షన్ 6-ఏ కింద కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. రేషన్ కార్డు లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు, తదుపరి జిల్లా కలెక్టర్ (సివిల్ సప్లైస్) వారి ఆదేశాలు వెలువడే వరకు దుర్గాప్రసాద్ నిర్వహిస్తున్న ఫెయిర్ ప్రైస్ షాప్ నెం. 1784002 కు సదరు షాపు ఇన్‌చార్జి బాధ్యతలను అప్పగించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా పౌర సరఫరా అధికారి మాట్లాడుతూ జిల్లాలోని ఏ ఫెయిర్ ప్రైస్ షాప్ డీలర్ అయినా పీడీఎస్ బియ్యాన్ని అక్రమ మార్గంలో తరలించడం, మళ్లించడం లేదా దుర్వినియోగం చేసినట్లు గుర్తిస్తే, వారిపై కూడా సెక్షన్ 6-ఏ కింద కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయబడతాయని హెచ్చరించారు.